కుష్ఠు సమస్త మేహవ్యాధులకు
మొదటినెలలోనే 40% నివారణ! బాల్కి కూడ గ్యారంటీ!!!
మాలెపిన్ అమోఘఔషధం
వివరములకు:- గ్రంథి రఘురామ గుప్త.
అమర జ్యోతి ప్రొడక్ట్స్,
మార్కాపురము. - కర్నూలు జిల్లా.

Regd. No M 1118

సంపుటం 46 సంచిక 231

# ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

320863

విజయ స్టోర్స్
58, టంకసాలవీధి, మద్రాసు-3
మేము అల్యూమినియము, స్టెయిన్ లెస్‌స్టీలు ఎనామిల్ పాత్ర సామగ్రి అన్ని రకములలో శ్రేష్ఠమైనవి. తేలికగాను, చిల్లరగాను, సరసమైన ధరలకు సప్లయి చేయగలమని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నాము. ఒక్కసారి తప్పక రండి!

గురువారం 3-3-1960 THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

# పంటలు పెంచే సమిత్తం దేశమంతటికీ ఒకే కౌలుదారీ చట్టం

## రాష్ట్రాలలోని రకరకాల పద్ధతుల సమన్వయానికి కేంద్రం పథకం

### అదనంగా 2 కోట్ల ఎకరాలసాగుకు 110 లక్షల టన్నుల ఆహారధాన్యాల ఉత్పత్తికి ప్రయత్నం

మహాబలేశ్వర్, మార్చి 2: వివిధ రాష్ట్రాలలో రకరకాలుగావున్న కౌలుదారీ శాసనాలను సమన్వయించి దేశమంతటికీ ఒకేరకమైన శాసనం ఉండేట్లు చేసేందుకు కేంద్రం ఆలోచిస్తున్నదని, త్వరలోనే పథకం తయారవుతుందని కేంద్రప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు.

తృతీయ ప్రణాళిక ఆఖరులోగా 110 లక్షల టన్నుల ఆహారధ్యాలు పండించాలన్న లక్ష్యం సాధించడంకోసమే కేంద్రం ఈ ఆలోచన చేస్తున్నదట.

మూడవ ప్రణాళికా కాలంలో సుమారు 2 కోట్ల ఎకరాల భూమిని అదనంగా సాగులోకి తీసుకొనిరావటం జరుగుతుందని భారత ప్రభుత్వ వ్యవసాయ కమీషనర్ డాక్టర్ జె. యస్. పటేల్ వెల్లడించారు.

తృతీయ ప్రణాళిక ఆఖరుకు 11 కోట్ల టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యాన్ని సాధించటానికి అనేక ఉత్తమ విధానాలు అమలు జరుగుతాయని ఇక్కడ ఒక గోష్ఠిలో మాట్లాడుతూ డాక్టర్ పటేల్ వివరం చేశారు. ఈ లక్ష్యం, ద్వితీయ ప్రణాళికకు విధించిన దానికంటె 350 లక్షల టన్నులు అధికమని వీరన్నారు.

"కౌలుదారులు ఎదుర్కొంటున్న హింసలను అరికట్టటానికి దాదాపు 250 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టటం జరుగుతుంది. ప్రస్తుతం ఉత్పత్తి అవుతున్న ఎరువులు దేశావసరాలలో సగానికిమాత్రమే సరిపోతున్నాయి. తృతీయ ప్రణాళిక ఆఖరుకు వాటి ఉత్పత్తి అయిదింతలు పెరుగుతుంది.

రైతుల భూములమీద అనేక కేంద్రాలు నెలకొల్పి పని ఎవిధంగా జరుగగలదనేదీ ప్రయోగాత్మకంగా చూపుతాయి. దీనివల్ల తరతరాలుగా వస్తున్న ప్రాచీన పద్ధతులకంటె జపాన్ పద్ధతి పొగులంటి నూతన మార్గాల ద్వారా ఎక్కువగా ఉత్పత్తిచేయటానికి వీలవుతుందని రైతులు గుర్తిస్తారు." అని డాక్టర్ పటేల్ చెప్పారు.

దేశవ్యాప్తంగా కౌలుదారుల చట్టాలను ఒకే విధంగా రూపొందించటం అభిలషణీయమని భారత ప్రభుత్వం భావిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తాలూకు ఉన్నతాధికారవర్గం వారొకరు పేర్కొన్నారు. ఈ చట్టాలు ఒకే విధంగాగాక, స్థిరంగాను ఉండేటప్పుడు, భూమిమీద పెట్టుబడి పెట్టటానికి ఆకర్షణీయంగా ఉండవని ఈ వర్గంవారు తెలిపారు.

రైతు పండించే పంటకు వ్యాపారమైన ధర లభిస్తుందనే హామీ కూడా అవసరమనీ, అధిక నిలకడగా ఉండాలనీ వీరు స్పష్టం చేశారు. ప్రస్తుతం నూటికి 80 శాతంలు పంట, మామూలు కౌలుపంటలో పేదరిలు మామూలుగా ఎక్కువగా ఉండేసమయంలో అమ్మివేయబడుతున్నది. కాని ఆపంట మార్కెటుకు చేరగానే దానిధర మూడింతలు పెరుగుతున్నది ఇంగ్లండులో ఎక్కువగా లాభదాయకమైనది కూడా.

కౌలుపట్టి రైతు తినపంటను అమ్మేశాక పులో ప్రభుత్వం 'కొనుగోలు సుంకాలు' పెట్టి, రైతుకు న్యాయమైనధర ముట్టేటట్లు హామీఇవ్వాలి. ఈఅంశాన్ని ప్రభుత్వం పరిశీలించవచ్చు." అని ఈ కేంద్రప్రతినిధి కొనియాడినట్లు తెలియజేశారు.

తృతీయ ప్రణాళిక కాలంలో ప్రవేశపెట్టబడ్డ కొన్ని పథకాలను ఇక్కడ సమీక్షించేందుకు అవుతున్న భారతీయ వ్యవసాయపరిశోధక మండలి తాలూకు దక్షిణ ప్రాంతీయ సంఘ సమావేశం చర్చించింది. ఈ సమావేశానికి డాక్టర్ పటేల్ అధ్యక్షత వహించారు. కుదాస్, ఆంధ్రప్రదేశ్, బొంబాయి మైసూరుల ప్రతినిధులు దీనికి హాజరైనారు. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ మైసూరులలో పరిశోధనను పటిష్టం చేయాలనీ, మద్రాసులో మోటాసాగుపు, భారీ ఎగుమతులకొరకు జవాబుచెప్పే పరిశోధనలను కూడా పెంచటానికి మద్రాసులో పరిపరిశోధన జరిపించాలనీ ఈ సమావేశం సిఫార్సుచేసింది. వీరవాని ఆహారపైరులని పిలవబడుతున్న జొన్న, సజ్జ, రాగి మొదలైనవాటి విషయంలో పనిని ఉద్ధృతంగా జరిపించవలసిన అవసరాన్ని గుర్తిస్తూ, ఈరకం పైరులలో ఉత్తమమైనవాటిని తియారుచేయటానికి, ఉత్తమోత్పత్తి ప్రక్రియలను రూపొందించటానికి తగిన పథకాలను యోచించాలని కూడా ఈసమావేశం సిఫార్సుచేసింది.

కాలు కొనుగోలు సమితి, కాలువలు పెట్టటానికి ఒకేరకంగా వుండాలని, యాజమాన్యపు హక్కులను కలిగివున్న ఆసామీకంటె, పంటపండించే కౌలుదారుకు హెచ్చు ప్రతిఫలం మిగిలేటట్లు, ఎక్కువ కౌలు పన్నుగా నేసుకొనే అవకాశం వుండేటట్లు చేయాలని ప్రణాళికల సంఘంవారు చాలా కాలం కిందట సూచించివున్నారు.

నమితి ప్రత్యేక సహాయనిధి ప్రధాన నిర్వాహకుడు శ్రీ పాల్ హాఫ్‌మన్ కేంద్ర కార్మికమంత్రి శ్రీ నందాను కలుసుకున్నారు.

## దక్షిణ మొరాకోలో ప్రచండమైన భూకంపం: 1000 మంది మృతి

### అగాదీర్ నగరం సర్వనాశనం: నష్టపడిన వారిసంఖ్య 5 వేలదాకా ఉండవచ్చునని అంచనా

రాబాట్, మార్చి 2: దక్షిణ మొరాకోలో ప్రముఖ వ్యాపారకేంద్రము, వినోదయాత్రాస్థలము అయిన అగాదీర్ నగరం, గతరాత్రి తీవ్ర భూకంపానికి గురిఅయిన ఫలితంగా వెయ్యిమంది పైచిలుకు మరణించారని, ఈ విధ్వంసకాండను కళ్ళారా చూచినవారు వెల్లడించారు.

ఈ ప్రమాదంలో మొత్తం నాలుగు వేలమందిదాకా మరణించి ఉంటారని అనధికారవర్గాలవారు చెప్పుతున్నారు.

భూకంపం సంభవించిన సమయంలోనే సముద్రం పొంగి నగరంలోని పల్లపుప్రాంతాలపై బడింది.

అయితే అధికారులు మాత్రం మృతులు, క్షతగాత్రుల సంఖ్య చెప్పేకంటె పైగా ఉంటుందని పేర్కొన్నారు.

విదేశీ యాత్రీకులతో కిటకిటలాడుతూ ఉన్న ఈ అగాదీర్ నగరం బాగా ఎండతిరిగే అట్లాంటిక్ కోస్తాలో ఉంది. వీరిలో చాలామంది ఈ ప్రమాదానికి లోనై ఉండవచ్చునని ఆందోళనగా ఉంది.

మొరాకోలో ఇంతటి దారుణమైన భూకంపం లోగడ ఎన్నడూ సంభవించి ఉండలేదు. భోగవిలాసాలకు ప్రసిద్ధిగాంచిన సాదా హోటల్, నామమాత్రాలేకుండా ధ్వంసమైపోయింది. ఇది సముద్రతీరానికి కొద్దిదూరంలో నే ఉంది.

నగరంలోని ఈ రకమైన హోటళ్ళన్నిండా యూరోపియన్ యాత్రికులు బసచేస్తున్నారు. వీరిలో బ్రిటిష్‌వారు, స్వీడిష్‌వారు ఇంకా ఇతరదేశీయులు ఉన్నారు. ఈ శీతాకాలంలో వచ్చిన ఎండ సుఖాన్ని కోరి వీరంతా ఈ హోటళ్ళలో దిగి ఉన్నారు.

మొన్న రాత్రి 11.39 (స్థానిక కాలం)కి ఈభూకంపం సంభవించింది. తరువాతి కొద్ది సెకండ్లలో నే ఉప్పెన వియంగా వచ్చిపడింది. సముద్రపు అలల వరదలోకి 800 గజాల వరకు నుగులు ప్రక్కకు తూ పరవళ్లు త్రొక్కాయి.

అధునాతన పద్ధతిలో కొత్తగా కట్టిన పట్నంలో నూటికి 70 భవనాలు ధ్వంసమైనాయి. మిగతావాటిల్లో నూటికి 90 భవనాలు పాడయాయి.

పురాతన నగరమైన కొస్బా, పక్షిలంగా దెందు మైళ్ళ దూరంలో ఉన్న పైకూనికి శిథిలము మాత్రం ఈ ఎద్దడినుంచి తప్పించుకున్నాయి. మృతుల క్షతగాత్రుల దేహాలతో ఆసావరం అంతా నావా భీభత్సంగా ఉంది.

పశ్చిమాఫ్రికాలోని ప్రపంచంతో సంబంధం లేకుండా పోయింది. వైమానిక పౌరవిమానాలన్నీ ఒకే ఒక టెలిఫోన్ మాత్రం పనిచేస్తున్నది. దానిని అధికారులు ఉపయోగించేందుకు ప్రత్యేక చానల్.

ఉత్తరదిశగానూ యే కొద్దిమీ వీటి ఎరవడికి కోసుకుపోయాయి. సముద్రం ఇంకా భయంకరంగా నే ఉన్నందువల్ల నౌకలు లోపలికి వెళ్ళి కొట్టుకొనిపోయిన వారిని ఒడ్డుకు చేరవేయలేకపోతున్నాయి.

ఈ భూకంపం, మొరాకో చరిత్రలో కనీ వినీ ఎరుగనంతటి తీవ్రమైనదని కొనియాడుకొనబడ్డది. మొరాకో లోని పరిశోధనాలయం పేర్కొన్నది. దీనికి వాల్చబడినది ఒక్కటే ఉంది. 1.65 లో రిక్టర్ స్కేలుపై సంభవించిన భూకంపంలో 40 వేలమందికి దాకా మృతులైపోయారు.

(పేజీ 4 చూడండి)

### 'మానాన్నను నాకుఇవ్వండి:' 12 ఏళ్ల బాలిక విలాపం

కొనెబ్రాంకా, మార్చి 2:— 'మా నాన్నను నాకు ఇవ్వండి' అని ఒకేవిధంగా ఏడుస్తూ 12 ఏళ్లి బాలిక కెల్వవ కేకపెట్టింది. అర్ధరాత్రి సమయంలో తినపక్కన నేఉన్న గోడకుప్పగా కూలిపోయిన తన పక్కమీద నుంచి అతికష్టానికి విపరీతగాయాలు పడిందని ఆమె చెప్పింది.

'మా అమ్మ, నాన్న, వాళ్లు పడుకున్న పక్కలు ఉన్నపాళంగా ఒక పెద్ద రంధ్రంలోకి మాయమైయాయి. ఉదయం 10 గంటలదాకా నేను అక్కడే ఆ గుళ్లకుప్పల్లో గీకుతూ కూర్చున్నాను. అవతల ఉన్నవాళ్లు నన్ను చూచి ఆశ్చర్యపోయారు" అని ఆ బాలిక తెలిపింది.

### పేరే మరచిపోయిన బ్రిటిష్ పౌరుడు

ఒక చిన్న బిడ్డ బిత్తరి చూపులు చూస్తూ, అస్పష్టంగా ఏవో కొన్ని మాటలు పలికినట్లు. ఆ బిడ్డకు మాట్లాడే శక్తి పోయినట్లు ఇక్కడి ఆస్పత్రిలో పనిచేస్తున్న ఒక వర్తకుడు చెప్పాడు.

రాత్రి అంతా ఒక పీడకలగా గడిపిన ఒక బ్రిటిష్ పౌరుడు తన పేరుకే స్పృహకు తెచ్చుకోలేకపోయాడు.

## బారత కమ్యూనిస్టుపార్టీకి రష్యన్లనుండి ధనసహాయం

### రాజ్యసభలో ప్రశ్నలు: తనకేమీ తెలియదని మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 2: భిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీలోని రష్యన్ టెక్నీషియన్లకు చెల్లించే డబ్బులో కొంత భారతీయ కమ్యూనిస్టు పార్టీ నిధికి వెడుతున్నట్లు రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యుడు (రిపబ్లికన్) శ్రీ బి. డి. ఖోబ్రాగాడే ఆరోపించారు.

తనకీ సమాచారము తెలియదని కేంద్ర రెవెన్యూ వ్యవహారాల మంత్రి శ్రీ కె. గోపాలరెడ్డి గారు ఇంత వాలాళాల మంత్రి తిరుపున సమాధానమిచ్చారు.

భిలాయ్‌లో ఇప్పుడు 871 మంది సోవియట్ టెక్నీషియన్లు వున్నారని, వారిలో చాలామంది నవంబర్ లో వెళ్ళిపోతారని శ్రీ గోపాలరెడ్డి చెప్పారు.

భారత కమ్యూనిస్టుపార్టీ నిధికి డబ్బు ఇవ్వవలసిందిగా ఆ రష్యన్లను బలవంతపెడుతున్నమాట నిజమేనా? అని ఖోబ్రాగాడే అడిగారు. తనకేమీ తెలియదని, రష్యన్ టెక్నీషియన్లకు అవసరాలు చేయగా మిగిలినదా? లేక సోవియట్ రాయబారి కార్యాలయం ద్వారా ఇస్తున్నారో కూడా తెలియదని గోపాలరెడ్డి జవాబిచ్చారు.

ఈ టెక్నీషియన్లకు సోవియట్ రాయబారి కార్యాలయమే డబ్బు చెల్లిస్తుందని ఒప్పందం ప్రకారం వారికి రావలసిన దానికన్న తక్కువ ముట్టాలందని, ప్రభుత్వం ఈ వ్యవహారాన్ని పరిశీలించి, తాను చెప్పిన్తు ఈ డబ్బు విషయంలో మరొక రాజకీయ పార్టీ నిధి యోగపడకుండా చూడాలని ఖోబ్రాగాడే అన్నారు.

డా॥ రాధాకృష్ణన్: భిలాయ్ కార్మికులకు ఇస్తే కమ్యూనిస్టు పార్టీ నిధికి ఏవో పార్టీకి చేరుతోందని వారు అంటున్నారు.

### ఆంధ్రకు మరో 4 చక్కెరి ఫాక్టరీలు

#### భారత ప్రభుత్వం కేటాయింపు

హైదరాబాద్, మార్చి 2: భారత ప్రభుత్వమువారు ఆంధ్రప్రదేశ్‌కు మరో 4 సహకార పంచదార ఫాక్టరీలను కేటాయించారు. వీనిని నిజామాబాద్, భీమడోలు (పశ్చిమ గోదావరి), బూరగపూడి (తూర్పు గోదావరి, భీమునిపట్నం (విశాఖజిల్లా)లో ఏర్పాటుచేస్తారు

"డా॥ జోసెఫ్ కుటుంబానికి 25 వేలరూపాయల విరాళం: నే నేవిధంగా తీసిపోయాను: నేనూ బి. ఎస్‌సి. ప్యాసయ్యాను కదా?"

### హాంకాంగ్‌లో చైనా కాందిశీకుల ఆరెసు

లండన్, మార్చి 1: చైనా సైన్యాలు ఫిబ్రవరి 22 న హాంకాంగ్‌లో ప్రవేశించి 25 మంది చైనా కాందిశీకులను బలవంతంగా వెనుకకు పోయినందుకు బ్రిటిష్ ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి తీవ్ర అభ్యంతరం పంపింది. అయితే ఈ అభ్యంతరాన్ని చైనా విదేశాంగశాఖలో యూరోపియన్ విభాగం అధికారి తిరస్కరించినట్లు బీజింగ్ ప్రభుత్వం ఇకముందు ఏవ్యతీరుగుంటుందో తెలపలేదన్నారు.

చైనా సైన్యాలు ఒక మోటారుకారులోనికి చైనా కాందిశీకులను కొండలలోకి తరిమితరిమి పట్టుకున్నారట.

హైదరాబాదు, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ సహాయ సంఘమును పునర్నిర్మించారు. ఇప్పటివున్న పదిమంది అధికారులు అయిగు అధికారి పర్యటకుతోడుగా పనిలో పలుగురు (శీయుతులు మాగంటి అన్నారి, రాజా రామేశ్వరరావు బి., వెంకటరత్నం యం. యల్ సి., విజయరామయ్యలను సభ్యులుగా నియమించారు.




కడపటి పేజీ చూడండి

## పైర్లకు, పశువులకు భీమా పథకం

హైదరాబాద్, మార్చి 2: పైర్లకు భీమా పశువులకు భీమా పథకాలను అమలుజరిపే విషయం పరిశీలనలో వున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి చెప్పారు.

ఇవాళ శాసనసభలో శ్రీ టి. తిక్కన్న కాంతిమ్మ ప్రశ్నకు సమాధానముగా ఇటువంటి ప్రయోగాత్మకముగా ఈ పథకమును కొనసాగించి, అనావృష్టికి గురిఅయ్యే ప్రాంతాలలో అమలు జరిపే పాడి కొనుగోలు పథకాన్ని విస్తరించి వివిధ శాఖాధిపతులతో ప్రాథమిక సర్వేలు జరుగుతున్నాయని శ్రీ రామచంద్రారెడ్డి తెలియజేశారు.

శ్రీ అలుపు ఎరుకునాయుడు ప్రశ్నకు సమాధానముగా చెరువు ఫాక్షిత్రప్రాంతాలను ప్రత్యేకించే పద్ధతిని విరమించి వ్యవసాయమంత్రి తెలియజేశారు. భూమి ఆలోచించే ఈసర్వేయం జరిగింపని భారత ప్రభుత్వమువారు సూచించిన ప్రత్యామ్నాయ పథకం విధానాన్ని దామిలా సభ్యులకు అందజేస్తామని అన్నారు.

## సింధు జలాలపంపిణీపై త్వరలోనే ఒప్పందం

### —నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 2: సింధూనదీజలాల పంపిణీవిషయమై భారత పాకిస్తాన్‌లకు త్వరలోనే ఒప్పందం కుదరగలదని ఆశిస్తున్నాను అని నెహ్రూ ఇవాళ ఢిల్లీకి బయలుదేరబోయే ముందు చెప్పారు.

ఒప్పందంపై పంతికం పెట్టడానికి మీరు లాహోరు వెళతారని పత్రికలలో వచ్చింది నిజమేనా? అని విలేఖరులు అడిగగా "మరుగు ఒప్పందం కుదిరితే విస్తాం" అని ప్రధాని జవాబు చెప్పారు.

కొంచెంసేపు ఆలోచించి "ఒప్పందం కుదిరితే లి. త్వరలోనే కుదురుతుందని ఆశిస్తున్నా. ఆతరువాతి చూద్దాం" అని శ్రీ నెహ్రూ అన్నారు.

సింధూనదీ జలాల పంపిణీ సమస్యకు రెండు నెలలలో ఒప్పందం కుదరగలదని ప్రపంచ బ్యాంకు నిన్న వాషింగ్టన్‌లో ప్రకటించింది. ఈ ఒప్పందంకోసమే తమ అధ్యక్షుడు ఎవ్ పదేపదేపులు జరుగుతున్నట్లు కూడా తెలిపింది.

1954 ఫిబ్రవరి ఉపఖండ ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు ఇరువైపుల ప్రతినిధులనూ ఒక్కొక్కరిని వాషింగ్టన్‌కు పిలిపించి ఒప్పందం తీయారవుతుంది. దీనిప్రకారం తూర్పువైపు ఉన్న సింధు ఉపనదులు - అంటే సట్లెజ్, బియాస్, రావి - ఈ మూడు భారతదేశానికి పడమటివైపు మూడు ఉపనదులు - సింధు, జీలం, చినాబ్‌లు పాకిస్తాన్‌కు లభిస్తాయి.

పశ్చిమవైపు ఉపనదుల నీరు పాకిస్తాన్ పంటపొలాలకు అందజేయడానికి కాల్వలు, ఆనకట్టలు నిర్మించాలని కొన్ని నిర్మాణాలు జరగవలసిఉంది. వీటికి 100 కోట్ల డాలర్లు ఖర్చవుతుందని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది.

సింధుజలాల తగాదా పరిష్కరించుకోడానికి భారత పాకిస్తాన్ లు మధ్యవర్తులు సుముఖంగా పాటుపడుతున్నందుకు మేము కొంతో సంతోషిస్తున్నట్లు మొన్న పార్లమెంటులో ప్రకటన చేసింది.

పడమటి ఉపనదుల ఉపయోగానికి తగిన పాకిస్తాన్‌లో కాల్వలు నిర్మించడానికి ఆర్థికంగా మరియు సాంకేతికపరమైన సహాయపడుతుందని 1947 లగాయతు జేలకుండా ఉన్నతిగాదా త్వరలో పరిష్కారమవాలని ఆశిస్తున్నారని విలేకరులతో అన్నారు.

భారత పాకిస్తాన్ సింధునదీ జలాల సమస్యకు పరిష్కారం కనుగొనడానికి అవసరమైన నిర్మాణాలకు ఖర్చులో తమ వాటా క్రింద వచ్చే 10 ఏళ్లి మీద కేంద్రప్రభుత్వం 22,100,000 డాలర్లు ఇస్తుంది.

### రాజ్యసభకు ఎన్నికలు

#### ఇంతవరకు 6 నామినేషనులు

హైదరాబాద్, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ శాసనసభ నుండి రాజ్యసభ సభ్యత్వానికి జరుగుతున్న ఎన్నికలలో ఇవాళ డాక్టరు బి. గోపాలరెడ్డి (కాంగ్రెసు) డాక్టరు కె. యల్. నరసింహారావు (కాంగ్రెసు) శ్రీ కోట పుల్లయ్య (కాంగ్రెసు) శ్రీ జె. సి. జాన్ రెడ్డి (కాంగ్రెసు) శ్రీ మాగంటి బసవయ్య (కమ్యూనిస్టు) శ్రీ ఎల్. (ఫ్రెడ్ (స్వతంత్ర) నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. నామినేషనులు వాపసు తీసుకొనుటకు మార్చి 4 వరకు గడువు వుంది.

## ప్రతి జిల్లాలోను ఆస్పత్రుల స్థితిగతులపరిశీలన

### శాసనసభ్యుల ద్వారా సమాచారం తెలుసుకోడానికి మంత్రి ప్రయత్నం

హైదరాబాదు, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ లో ప్రతిజిల్లాలోను ఆస్పత్రులు వైద్య ఆరోగ్యశాఖ సౌకర్యాలు ఎల్లా వున్నదీ, వాటిని ఏవిధంగా వృద్ధిచేయవలసిందీ తయారు జిల్లాల్లోని ప్రజాప్రతినిధులు లేదా శాసనసభ్యులనుంచి తెలుసుకోవడానికి వైద్య, ఆరోగ్యశాఖల మంత్రి శ్రీ పి. వి. జి. రాజు ప్రారంభించారు.

శ్రీ పి. వి. జి. రాజు నిన్న అనంతపురం జిల్లాకు వెళ్లారు శాసనసభ్యుల నుంచి ఆజిల్లాలోని వైద్యంపరిస్థితి గూర్చి అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఈవిధముగా 20 జిల్లాల నుంచి శాసనసభ్యుల అభిప్రాయాలను ఒక్కొక్కరోజున తెలుసుకుంటారు. వైద్య, ప్రజారోగ్యశాఖల అధికారులుగూడా ఈ సమావేశాలలో పాల్గొంటున్నారు.

అనంతపురంజిల్లా ఆస్పత్రిభవనాలు త్వరలో నిర్మాణం పూర్తిచేయాలనీ, తాలూకా కేంద్రాలలోనూ, ఇతరత్రా వైద్యసౌకర్యాలు హెచ్చుచేయాలనీ, వైద్యులు లేని, మందులు లేని ఆస్పత్రులలో అటికొనాకర్యాలు వృద్ధిచేయాలనీ గ్రామీణులకుకూడా వైద్యసౌకర్యాలను వృద్ధిచేయాలనీ సభ్యులు మంత్రికి విన్నవించారు.

## రోజా పుష్ప తైల్యము

జలదోషం, గర్భవాతం, మలబద్ధకం, హరించి శక్తిగా విరోధము తీరక క్షీణ కలిగించును. 5 తు॥ డబ్బి రు 1-4-0 పోస్టేజి రు 1-1-0 మా క్యాటలాగు, కాలండరు ఉచితం.

వి. కె. వి. అండు కో, ఆయుర్వేద సమాజం. పెరికపి, నెల్లూరు జిల్లా.


ఆంధ్రప్రదేశ్ హిందూమతి దేవాదాయ ధర్మాదాయ సంస్థల పరిపాలన శాఖ కమిషనరు వారి కార్యాలయం, హైదరాబాదు.

శ్రీ పి. లక్ష్మయ్య బి. ఎ., బి.ఎల్. కమిషనరు వారి పక్షమున:

పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు తాలూకా, కాకర్ల మండలపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ చౌడేశ్వరీ స్వామివారి దేవస్థానమునకు చెందిన సర్వే నెంబరు 366/2 లోని యకరా 1-81½ సెంట్లు విక్రయించుటకు అనుమతి యిమ్మని విషయమై

ఆర్డరు నెం. 57/9 2-60.

ఈ కేసు 4-2-60 తేదిన ఆఖరుతీర్పు నిమిత్తము తీసుకొనబడి, నేటి వరకు పెండింగులో వుంటూ, యీ భూముల విక్రయమును విషయమై యెవరినుండిగాని యెట్టి ఆక్షేపణలు రానందున, కమిషనరు వారు తన ముందుంచబడిన రికార్డులు పూర్తిగా పరిశీలించి యీ క్రింది విధముగా ఉత్తర్వులు జారీచేసియున్నారు.

ఆర్డరు

పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా, కాకర్ల మండలపల్లి గ్రామములోని పై దేవస్థానమునకు చెందిన సర్వే నెం. 366/2 నందలి యకరా 1-81½ సెంట్ల భూమిని విక్రయించుటకు సదరు దేవస్థానం ట్రస్టీ ఉత్తర్వులు కోరుచూ దరఖాస్తులు చేసియుండెరి. హిందూ రిలిజియస్ అండ్ చారిటబుల్ ఎండోమెంట్సు అసిసెంటు కమిషనరు, ఏలూరు వారు, సదరు భూముల అమ్మకము, అనపరమనియు, లాభకరమనియు, సిఫార్సు చేసియున్నారు. 1951, మద్రాసు హిందూ రిలిజియస్ అండ్ ఛారిటబుల్ ఎండోమెంట్సు సెట్టమములోని 29-వ సెక్షన్ ప్రకారము భూమి అమ్మకమునకుయై ఆక్షేపణలు కోరుచూ నోటీసు ప్రకటింపబడినది. నిర్ణీత కాలములోగా రుసరినుండియు, యెట్టి ఆక్షేపణలు రాలేదు.

అందువలన నేను, దేవస్థానము ట్రస్టీని పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం తాలూకా, కాకర్లమండలపల్లి గ్రామములో దేవస్థానమునకు చెందిన యకరా 1-1½ట్లు భూమిని క్రింద షరతులకు లోబడి బహిరంగ వేలములో విక్రయించుటకు అధికారము యిచ్చుచున్నాను. (1) భూమి వేలము హెచ్. ఆర్. & సి. ఇ. ఆక్షిస్టెంటు కమిషనరు, ఏలూరు వారి సమక్షములో జరుపవలెను. వేలమునకు 15 దినముల ముందుగానే సదరు వేలము విషయమై ఒక దినపత్రికలో ప్రకటించియు, తమకు కొటించియు, అందరకు తెలియపర్చవలెను. (2) వేలము హెచ్. ఆర్. & సి. ఇ. కమిషనరు హైదరాబాద్ వారి ఆమోదమునకు లోబడియుండును. (3) వేలముద్వారా వచ్చిన ధనములో దేవాలయమును పరు పమందలి భూములు కొనేవరకు, బడ్డీ వచ్చే డిపాజిట్టుగావుంచవలెను.

పి. లక్ష్మయ్య,
కమిషనరు.


పాలకొల్లు చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘం లిమిటెడ్, పాలకొల్లు (ప॥ గో॥ జి॥)

## టెండరు తేదీ పొడిగింపు

పై సంఘం తిరపుర పాలకొల్లులో చేనేత పారిశ్రామికులకు ఈ దాబాయించ్చు కట్టుటకై ఆంధ్రపత్రికలో 17-2-60 తేదీ ప్రకటన ద్వారా పిలువబడిన టెండర్లు దాఖలు చేసికొను తేదీ 25-2-60 నుండి 8-3-60 తేదీ సా॥ 4 గంటల వరకు పొడిగింపబడిన దనియూ, యితర షరతులు యథాప్రకారమే వుండగల పనియు యింగువెంట ప్రకటించడమైనది.

వి. కోటయ్య,
ప్రెసిడెంటు.


విశాఖపట్నం పోర్టు,

## టెండరు నోటీసు

కంచిపాలెం "సి" నివాస స్థలములలో ఇళ్ళపు నివాస గృహములు, యూనిట్ 1-కి అయిదుబ్లాకుల చొప్పున రెండు యూనిట్లు కట్టుటకు అనుభవగలిగిన కంట్రాక్టర్లనుండి నిర్ణయించిన ఫారములలో సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, విశాఖపట్నం పోర్టు వారిచే 16-3-60 తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలవరకు దాఖలు చేసికొనబడును. ఆ దినము మధ్యాహ్నము 12-30 గంటలకు హాజరులో నున్న టెండరర్ల సమక్షమున టెండరు కమిటీవారిచే టెండర్లు తెరువబడును.

టెండరు ఫారములు స్పెసిఫికేషనులు కావలసినవారు, రొకముగా చీఫ్ అకౌంటెంటు (పోర్టు), వారికి ఆఫీసు పని దినములలో పెట్టు 1-కి రు 2/- (రెండు రూపాయలు మాత్రము) చెల్లించి పొందిన రశీదును తమ దరఖాస్తుకు జతపరుస్తూ, సూపరింటెండింగ్ ఇంజనీరు విశాఖపట్నం పోర్టు వారికి, టెండరు ఫారములకై ప్రత్యేకముగా దరఖాస్తు చేసి, పొందవలెను.

టెండరు ఫారములు వగైరాలు పోస్టు ద్వారా పంపగోరువారు రు 2/-(రెండు రూపాయలు మాత్రం) అదనముగా ప్యాకింగు పోస్టేజి ఛార్జీలు క్రింద పంపగోరుచుమైనది.

ఎస్టిమేటు మొత్తము రు 1,84,563.

సూపరింటెండింగు ఇంజనీరు.

విజయవాడ మునిసిపాలిటీ

## నోటీసు

విజయవాడ మునిసిపాలిటీకి సంబంధించిన మార్కెట్టు, కాయగూరల స్టాండు, లారీస్టాండు, కిటేలా, మాంసపుఛాపులు ప్లాటులు మునిసిపాలిటీకి చెందిన కట్టడములు 1960-61 సంవత్సరమునకు గుత్తలు ది 7-3-60 తారీఖున శ్రీ కమిషనరు గారిచే మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలము చేయబడును. పాటలో పాల్గొనదలచినవారు సదరు పాటలకు వర్తించు షరతులు గల నోటిఫికేషన్ దరఖాస్తు మీద కమిషనరు గారికి వ్రాసి పొందవచ్చును. సదరు ఫారమునకు సంబంధించిన ధరావతు రొక్కము రూపముగ చెల్లించి రశీదు పొందవలయును.

(సం) అజిత్ సింగ్
కమిషనరు.

## మచిలీపట్నం మునిసిపాలిటి

## 1960-1961 సంవత్సరం టెండరు నోటీసు

1960 సం॥ మునకు అచ్చువేసికి మరియు యీ క్రింద పుదహరించినవి పరరా చేయుటకు గాను 1960-61 సం. మునకు గాను టెండరు ఆహ్వానపత్రాయడి వేలు వేయబడిన టెండరులు శ్రీకమీషనరు గారిచే గాని వారిచే యిండులకు అధికారము యిర్వబడిన వారిచే గాని ది 14-3-1960 వ తేదీ పాయంత్రము 3-30 గంటలకు సమయమునకు హాజరులో నున్న టెండరు దారుల ఎదుట తెరువబడును. ప్రతి టెండరు వాటి ఎదుట వుదహరించిన మొత్తము ధరావతుతో చేర్చి పంపవలెను. టెండరు దాఖలు చేయుటకు గల సాధారణ షరతులు, ప్రత్యేక షరతులు తమ పాల బిళ్ళ అంటించిన కవరులో మునిసిపల్ ఖజానాలో రూ. 0.25. లు చెల్లించి వ్రాతి పూర్వకముగా అడిగి పొందవచ్చును.

| క్రమ సం. | పనికి సరఫరా తప్పనిసరి. | ధరావత్తు. |
|---|---|---|
| 1. | అచ్చుపని | రూ. 50 |
| 2. | స్టేషనరీ సామానుల సరఫరా | రూ. 100 |
| 3. | టైపు రైటింగు సామానుల సరఫరా | రూ. 100 |
| 4. | పేరా సరఫరా | రూ. 10 |
| 5. | ఫిరంగి మందు సరఫరా | రూ. 50 |
| 6. | సాధారణ ధీపములకు కావలసిన పరికరముల సరఫరా | రూ. 50 |
| 7. | లాంతరుల మరమ్మతు | రూ. 25 |
| 8. | కిరసనాయిలు సరఫరా | రూ. 100 |
| 9. | కన్సర్వన్సీ సామానులు అంటి ఫైలేరియా సామానుల సరఫరా | రూ. 300 |
| 0. | టీ కొలు చేయుటకు గాను కావలసిన సామానుల సరఫరా | రూ. 50 |
| 1. | ఆహారములు పంపిణ్ణు తీసుకొనుటకు కావలసిన సామానుల సరఫరా | రూ. 25 |
| 2. | కన్సర్వన్సీ డిపో నందలి గొడ్లకు కావలసిన మేత సరఫరా, | |
| | 1. ఊకలు | రూ. 200 |
| | 2. తెలగపిండి | రూ. 100 |
| | 3. తవుడు | రూ. 200 |
| | 4. ఉప్పు | రూ. 10 |
| | 5 మినరల్ మిక్చర్ | రూ. 25 |
| 3. | కాటేల డిపోకు కావలసిన సామానులు సరఫరా | రూ. 50 |
| 4. | గ్రాయింగు పరికరముల సరఫరా | రూ. 25 |
| 5. | పబ్లికు వర్క్సునకు వాటరువర్క్సునకు కావలసిన సామానుల సరఫరా | రూ. 200 |
| 6. | మాతా శిశు సంక్షేమశాలయమునకు కావలసిన సామానులు సరఫరా | రూ. 25 |
| 7. | ప్రజారోగ్యశాఖ లారీలకు, ట్రాక్టర్లకు వలయుసామానులు సరఫరా | రూ. 100 |

(సం) ఎస్. ఎమ్. మూర్తుడు,
కమిషనరు.

27-2-60.

ఫిబ్రవరి 25 వ తేదీన ఢిల్లీలో జాతీయ క్రీడోత్సవం లో బొంబాయి ప్రతినిధురాలు క్రిస్టియన్ ఫొరెజ్ 92 అడుగుల 5½ అంగుళాల దూరానికి డిస్కు విసిరినప్పటి చిత్రం.

# క్రీడారంగం

## శీతకాలపు ఒలింపిక్ పోటీలలో రష్యా గెలుపు

### ఉభయ జర్మనీలకు ద్వితీయస్థానం

స్క్వాలీ, (కాలిఫోర్నియా), మార్చి 1: ప్రపంచ ఒలింపిక్ పోటీల సందర్భంగా యిక్కడ జరిగిన ఎనిమిదవ శీతకాలపు ఒలింపిక్ క్రీడోత్సవంలో సోవియెట్ యూనియన్ ఏడు స్వర్ణపతకాలు గెలుచుకొన్నది. ఫిబ్రవరి 28 వ తేదీతో అంతమైన ఈ శీతకాల ఆటల పోటీలలో మరే దేశమూ ఇన్ని పతకాలు గెలుచుకొని వుండలేదు.

మొత్తం 28 స్వర్ణపతకాలలోను (ఒక్కొక్క పోటీలో ప్రథమ స్థానం వహించేవారికి ఒక్కొక్క స్వర్ణపతకం) బహూకరించిన దు తుం ది) రష్యా, ఉభయజర్మనీలు కలసివాలును, అమెరికా, స్వీడెన్, నార్వేలు తలమూడు, కెనడా, స్విట్జర్లాండు, ఫిన్లాండు తలరెండు, ఫ్రాన్సు, ఆస్ట్రియా చెరొకటి గెలుచుకొన్నవి.

ఈ పోటీలలో మొత్తం 30 దేశాలు పాల్గొన్నవి.

గత మూడేళ్లలోను ప్రపంచం ఐస్ హాకీ ఛాంపియన్‌షిప్ గెలుచుకొన్న కెనడాను ఈసారి తొలగించి అమెరికా ఓడించివేసి మొట్ట మొదటి సారి ఐస్ హాకీ స్వర్ణపతకం సంపాదించింది. అమెరికా జట్టులో రిజర్వుగా వున్న శ్రీ మెకార్టర్ పిక్కుగోలలను నివారించి తినజట్టు విజయానికి ప్రధాన కారకుడైనాడు.

## రష్యా చెస్ పోటీలు

### కొర్బొనోవ్‌కు ఛాంపియన్ షిప్

మాస్కో, ఫిబ్రవరి 28: 1960 వ సంవత్సరపు సోవియెట్ చతురంగం ఛాంపియన్ షిప్‌ను గ్రాండ్ మాస్టరు కొర్బొనోవ్ గెలుచుకొన్నట్లు "టాస్" ప్రకటించింది.

26 వ తేదీ ఉదయం లెనిన్ గ్రాడ్‌లో జరిగిన కడపటి పోటీలో శ్రీ కొర్బొనోవ్ శ్రీ మాటిసన్‌ను అద్భుతరీతిలో ఓడించి వేసినట్లు కూడా సోవియట్ వార్తా సంస్థ తెలియజేసింది.

## టేబుల్ టెన్నిస్ టెస్టుపోటీలు

### మద్రాసులో భారత్ వియత్ నామ్‌లకు

మద్రాసు, మార్చి 2: భారత్ వియత్ నామ్‌కు మొదటి టేబుల్ టెన్నిస్ టెస్టుపోటీ మద్రాసు మెమోరియల్ హాల్ లో మార్చి 4వ, 5వ తేదీలలో జరుగుతాయి.

వియత్ నామ్ తరపున క్రీడాకారులు లె నా డింగ్, మైహాన్-హాల్, ట్రాన్ హాన్‌ల్యూ ఈపోటీలలో పాల్గొంటారు. భారతజట్టు త్వరలో నిర్ణయ మౌతుంది. రెండు టీములవారు మార్చి 5వ తేదీని మద్రాసు వస్తారు.

వియత్ నామ్ ప్రస్తుతం ఆసియా ఛాంపియనులు.

## ఆంధ్రకేసరి కబడ్డీ పోటీలు

### హైదరాబాద్‌లో జరిగిన వాటి ఫలితాలు

హైదరాబాద్. మార్చి 1: విక్టరీ ఆటస్థలంలో జరిగిన ఆంధ్రకేసరి కబడ్డీ టోర్నమెంటులో సీనియర్స్ ఛాంపియన్‌షిప్‌ను అర్వన్ కబడ్డీ నగర్ (32 పాయింట్లు), జూనియర్ల, ఛాంపియన్ షిప్‌ను పి. పి. ఎస్. అప్జల్ గంజ్ టీము (48 పాయింట్లు) గెలుచుకొన్నవి. సీనియర్ లలో ఆర్. ఆర్. టీము (18 పాయింట్లు), జూనియర్ లలో పి. పి. ఎస్. బాగ్ టీము (26 పాయింట్లు) ద్వితీయ స్థానం వహించినవి.

27వ తేదీన కడపట పోటీలు జరిగినవి.

రాష్ట్ర అంతరంగిక శాఖ మంత్రి శ్రీ ఎమ్. నరసింగ రావుగారు వాటి పోటీలకు అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు.

పోటీల నిర్వాహక సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. ముజీ బుద్దీన్, కబడ్డీ సీనియర్ లకు ట్రాఫీని లక్ష్మీనుంచి తను కుమారుని పరంగా పంపిన శ్రీ హనుమాన్ భార్గివాకు, జూనియర్ లకు ట్రాఫీ బహూకరించిన శ్రీ ఎన్. వెంకట రెడ్డిగారికి ధన్యవాదాలర్పించారు.

పోటీల నిర్వాహక సంఘం కార్యదర్శి శ్రీ కె. నరసింగరావుగారు వార్షిక నివేదిక చదివారు.

మంత్రి శ్రీ నరసింగరావుగారు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని క్రీడలు అభ్యసించి మానసిక శారీరక శక్తులను పెంపొందించు కోవాలని హితవు చెప్పారు.

## జామీనులోవుండగా మళ్లీ దొంగతనం

కాళహస్తి, ఫిబ్రవరి 22: మేకల సుబ్రహ్మణ్యం అనే అతనిపై 8-వ తేదీన పట్టి ఇన్‌స్పెక్టరు శ్రీ యం. రామలింగారెడ్డి కొన్ని పాత్రలు, బండి ఆధారాలు స్వాధీనం చేసుకున్నారు. ఇవి చోరీపొత్తుగా అనుమానిస్తున్నారు.

ఇతను ఇదివరలో జైలుశిక్ష అనుభవించివున్నాడు. ప్రస్తుతం బెయిలుపై విచారణలో వుండి జామీనుపై విడుదలయివున్నాడు. (స్వ. వి.)

## నేపాలు విద్యాశాఖ డైరెక్టరుగా ఆంధ్రుని నియామకం

హైదరాబాద్ ఫిబ్రవరి 29:— ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. ఫణీంద్రుడు నేపాల్ విద్యాశాఖ డైరెక్టరుగా నియుక్తులయినారు. వీరు 3 సంవత్సరాలపాటు ఆ పదవిలో వుంటారు.

వీరు ఉపాధ్యాయుడుగా జీవితము ప్రారంభించి 33 సంవత్సరాలు విద్యాశాఖలో వివిధ హోదాలలో పనిచేసి ఈ సంవత్సరం రిటైరు కాబోతున్నారు. నూతన ఉద్యోగములో చేరేందుకు రమ్మనే వారం బయలుదేరి వీరు ఖాట్మండు వెడతారు.

శ్రీ ఫణీంద్రుని గౌరవార్థం శుక్రవారం విద్యాశాఖ డైరెక్టరు శ్రీ రాంలాల్ అధ్యక్షతన విడ్డోలు సభ జరిగింది. డైరెక్టరు ఫణీంద్రుని పాండిత్యమును, గుణములను ప్రస్తుతించారు. శ్రీయుతులు సి. బి. రావు, డి. సంగమేశ్వరరావు మాట్లాడారు.

## ఆకాశవాణి

[తెలుగులో వార్తలు — ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు — ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

### శుక్రవారం, మార్చి 4

### హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తిరంజని 7-15 టి. టి. సీతి 7-40 గాంధీ చర్చ 8-15 హిందీ వా. 8-30 ప్రభాతి ముక్తిఫ్: ఖయాల్ లలిత్

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1 శ్రీ సంసార్ (హిందీ) 1-30 సుశీలావ్యాపారి: గీత్, భజన్ 2 వీణ 2-10 ఉ. వా. 2-20 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన 3-45 మాధ్యమిక పాఠశాలలకు (విజయవాడనుండి రిలే)

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాం వా 6-15 నాటిక (ఉర్దూ) 6-45 ప్రసార్ గీత్ 7-15 గాంధీ చర్చ (హిందీ) 7-30 మదరాస్ వలె 9-15 ఉ. వా. 9-30 విజయవాడ వలె 9-45 గీత్, భజన్ 10 ప్రభాతి ముక్రఫ్: ఖయాల్ లలిత్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### హైదరాబాదు (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 (ఎ) వలె

(30.86 మీటర్లు)

మ॥ 12-30 (ఎ) వలె 1 టి. టి. సీతి 1-30 (ఎ) వలె 2-10 వీణ 2-20 పాకాల సాంత్రీదేవి 2-50 వాతావరణ సూచన 3-45 (ఎ) వలె

(60.12 మీటర్లు)

సా॥ 6 (ఎ) వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) వలె 9.15 లలిత్ సంగీత 9-30 (ఎ) వలె 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

### విజయవాడ

((2571 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే) 7-15 హైదరాబాద్ వలె 7-40 గాంధీ చర్చ 8-15 హిందీ వా. 11-0 మాధ్యమిక పాఠశాలలకు 12-30 కార్మికులకు కార్యక్రమము 1.0 శిష్టబ్రహ్మయ్యశాస్త్రి: వయోలిన్ 1-30 డి. కె. పట్టమ్మాళ్ 6-0 స్థానిక ప్రకటనలు 6 5 ప్రాం. వా. 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7.15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 మద్రాస్ వలె 9 15 ఆకాశవాణి వాద్యబృందం 9-30 పండుగకు పుట్టినంటికి: నాటిక 9.45 శిష్ట బ్రహ్మయ్యశాస్త్రి: వయోలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

### మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6 55 మంగళగానం 7.00 తురిప్పాడుల్ నళ్ 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళము) 7-15 తి. వా. 7-30 తిరుచ్చిపలే 8-00 మధురగీతం 8-15 వాద్యసంగీతం.

మ॥ 12-30 మాధ్యమిక పాఠశాలలకు (తమిళము) 1.00 మాదర్ సిగప్పి 1-30 గానమంజరి 1.40 హిం. వా. 1-50 గీతమంజరి 2.00 తి. వా. 2-10 ఉన్నత పాఠశాలలకు (తమిళము) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 క్లారినెట్ 5-45 ప్రసంగము (తమిళము) 6-00 భజన్ 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 గ్రామస్థులకు (తమిళము) 7-15 తి. వా. 7-30 నేరునూరి కృష్ణమూర్తి 9.00 కదంబం 9-15 వాద్యగోష్ఠి 9-30 పురుషులర్ — లలిత సంగీతం 9-45 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

### మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమము (తమిళము) 12-30 ఎ వలె 1.00 కదంబం 1-40 గానమంజరి 2-00 మధుర సంగీతం 2-10 ఎ వలె.

(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు 6-00 ఆం. వా. 6.05 ఎ వలె 6-15 కార్యక్రమ వివరణ (తమిళము) 6.20 వి. జయలక్ష్మి 7-15 సంగీతమాల 7-30 ఎ వలె 9-15 ఆంగ్లంలో ప్రసంగం 9-25 వాద్యసంగీతం 9-50 పాశ్చాత్య సంగీతం 10-20 ప్రసారసమాప్తి.

## బ్రతికిఉండగా సర్దార్ పటేల్ నెహ్రూకు పెద్ద ప్రతిపక్షం

### గవర్నర్ జనరల్‌గా తనుపహించినపాత్ర: వాల్తేర్ సభలో ప్రశ్నలకు రాజాజీ జవాబు

(స్వకీయ విలేఖరి)

వాల్తేరు, మార్చి 1: తాము గవర్నరు జనరల్‌గా వుండిన రోజుల్లో ప్రతిపక్షం అవశ్యకతగురించి అంతగా ఎందుకు పట్టించుకోలేదో శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచారి నేడిచ్చట ఒక బహిరంగసభలో వివరించారు.

"ఆరోజుల్లో సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్ మన్నధానిశ్రీనెహ్రూకు ఒక పెద్ద ప్రతిపక్షం. నాకుటుకు నేను ఆ ఇద్దరిమధ్యా కలతలు తీవ్రంగాకుండా చూసి ప్రభుత్వంలోని గుట్టు రచ్చకెక్కకుండా కాపాడాను."

ఆరూపులు, కిలికూతలు, చప్పట్లు, తాళాలతో శ్రీమాన్ రాజగోపాలాచారి ప్రసంగానికి అడ్డు తగులుతూ "ఆ రోజుల్లో ప్రతిపక్షం గురించి మీరు ఎందుకు ఆలోచించ లేదు?" అని ప్రశ్నలు వేసినవారు ఈ సమాధానంతో స్తబ్దులయినారు.

శ్రీ విజయవాడ రామచంద్రారెడ్డి పరిచయ ప్రసంగంచేస్తూ శ్రీ రాజాజీ సేవలను, దీక్షను, నిజాయితీని, ప్రశంసించారు. శ్రీ యం. పట్టాభిరామిరెడ్డి స్వాగతమిస్తూ శ్రీ రాజాజీ నెలకొల్పిన స్వతంత్రపార్టీ త్వరలో అధికారం చేపట్టి ఆదర్శప్రాయంగా వ్యవహరించగలదని తమ విశ్వాసం వెల్లడించారు.

శ్రీ రాజగోపాలాచారి జనంలో అల్లరిని లెక్కచేయకుండా ఇలా ప్రసంగించారు.

"రాజకీయ తగాదాలు మామూలే. ఘట్టాటలవంటివి కావు. వ్యక్తులమధ్య తగవులూ నే బురిరొకరు ద్వేషించుకుంటారు. కాని రాజకీయ రంగంలో తగాదాలు ఎంతగా వస్తే అంతగా ఒకరి నొకరు గౌరవించుకుంటారు. ఇది నా అనుభవం. పాతకేళ్ళికి ఎదగటం ఆపివేయాలి మానవ శరీరం. కాని మనస్సుమాత్రం 80 ఏండ్లు వచ్చినా క్రొత్త క్రొత్త పెద్దలతో పటానికి, తెలుసుకొనటానికి, సిద్ధంగానే వుంటుంది. అందుకనే రాజకీయ పేత్తలు వృద్ధులవుతున్నకొద్దీ దేశానికి అది లాభదాయకం. పెనికులు నిర్ణీత వయస్సుకాగానే ఉద్యోగంనుంచి విరమిస్తారు. కాని వృద్ధరాజకీయ పేత్తలకు అడిహా వుండదు."

"రాజకీయాలు ప్రజల క్షేమాన్ని కాంక్షించేవే అయివుండాలి. అయితే ప్రజలు అనగానే స్త్రీలు, పురుషులు, తోబాటు భిన్నవర్గాలు అన్న నిర్వచనంకూడా దృష్టిలో పుంచుకోవాలి. అంటే, భిన్నరుచులు, అభిరుచులూ, మనస్తత్వాలు, అని అర్థం. కాబట్టిఒక వర్గం అధికారంలోవుండి ఇచ్చంతచ్చినట్లు శాసనాలు చేస్తూవుంటే, ఎమిటి అర్థం? అది నిరంకుశత్వం కాదా? పూర్వం రాజులు, మహారాజులు ఏలేవారు. ఎలా ఏలారు? బంధుమిత్రుల నుంచి సలహాదారులను ఎన్నుకోలేదే! దళంలో పెద్దలు, విజ్ఞులు, అయినవారి నుంచి సలహాలు తీసుకున్నారు. కాని మన ప్రభుత్వంలో ఈనాడు తెలివైన వారితో పాటు తెలివి తక్కువవారు కూడా ఉన్నారు."

"మన కిష్టమున్న ఇబ్బందులు, వ్యతిరేకబట్టి ప్రభుత్వంలో చాలా పార్టీలుండాలి. అధికారంలోకి వచ్చినవారు ప్రజల ఏకగ్రీవాభిప్రాయంతో వచ్చినవారుకారు. అధిక సంఖ్యాకుల ఆమోదంతో వచ్చినట్లువంటివారు. ఉదా: కేళి తీసుకోండి. కమ్యూనిస్టులకు చాలా బాగానే వోట్లువచ్చాయి. కాని అధికారంలోకిమాత్రం ఐక్య సంఘటన వచ్చింది. వీరిపని ఇనుక జరిగినదాన్ని తిరగదోడటం. ఏపార్టీ అధికారంలో కొచ్చినా న్యాయం, ధర్మం, పాటించి పాలించాలి. అప్పుడే ప్రతిపక్షానికి సంతృప్తి. నేను అధికారంలో వున్నప్పుడు నన్ను ప్రతిపక్షం సహించింది. కాని ప్రభుత్వంలో నన్ను చాలామంది వ్యతిరేకించారు."

"ఏ ప్రభుత్వం వచ్చినా ప్రతిపక్షం వుండాలి. నేను ఈ మాటే అంటే కాంగ్రెసులో ప్రముఖులంతా సమర్థించారు. ఈ నాడు మనకూ ప్రతిపక్షాలున్నాయి. కాని, వాటి విధానాలు, ప్రభుత్వవిధానాలు ఒకటే."

"సోషలిజం ప్రమాదకరమైన సిద్ధాంతం. సంపద సమానంగా పంచటం దీని వుద్దేశం కాని మనకు సంపద ఎదీ? ఉన్నదల్లా దరిద్రమే! దాన్నే అంతా పంచుకోవాలి! ఈ మాటలు శ్రీ నెహ్రూయే నేపాల్ లో ఒక సందర్భంలో అన్నారు. కనుక మనం ఇప్పుడు ముందు సంపదను బాగా పెంపొందించుకోవాలి."

"భూములధరలు పడిపోతున్నాయి. కొనేవాళ్లు లేరు. కాని బస్తీలలో ఖాళీస్థలాల ధరలు మాత్రం పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితిలో నా భూములకు పరిమితులు, భూసంస్కరణలు అంటూ శాసనాలు చేయడం!"

"సోషలిజం బలవంతపు చాకిరీ చేయించవచ్చునని అంటున్నది, చైనా, రష్యాలలోలే. ఏమైనాలు నిషిద్ధం. మనం సంధియుగంలో వున్నాం గనుక ఎవో ఒకటి, అలా ఏమైనాలు చేసేనా ప్రభుత్వం పూదుకుంటున్నది. కాని చివరకు మన ప్రభుత్వంకూడా ఏమైనాలు నిషేధిస్తుంది. అలాగే ఇప్పుడు సహకార వ్యవసాయం బిచ్చగాం అంటుంది. రేపు ఇది నిర్బంధం అవుతుంది. అగ్గులో చేసేవారికి బయటకుపోయే మార్గాలు బంద్ అవుతాయి."

"ఈనాడు రష్యా, చైనాలు రెండూ పెద్ద జైళ్ళవంటివి. ప్రభుత్వాలు సుఖంగా వుంటాయి. ప్రజల బాధలు ఎవరికర్థమవాలి! నోమేజం నిర్బంధ విధానాన్ను బుపరుస్తుంది కాని స్వతంత్రవాదీ స్వేచ్ఛను కోరుతుంది. ధర్మపథమే మనకు పూర్వం కొనాడింది. అదే ఈనాడూ మనకు ఐక్యతతో ఉండేట్లు చేస్తుంది. ప్రభుత్వ అసమర్థ్యంవల్ల అధర్మపథాలు త్రొక్కటం సంభవిస్తున్నది. ఇప్పుడిప్పుడే సరిదిద్దుతుంటున్నాం."

## 'దేశభక్త వంతెన'

### పబ్లిక్‌వర్క్సు మంత్రిచే గుంటూరులో ప్రారంభోత్సవం

గుంటూరు, ఫిబ్రవరి 28: ఇక్కడి అమరావతీరోడ్ పై నిర్మించిన రైల్వే ఓవర్ బ్రిడ్జికి రాష్ట్ర పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ సత్యనారాయణరాజు నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఈ వంతెనకు, స్వర్గీయ కొండా వెంకటప్పయ్య స్మృతిచిహ్నంగా "దేశభక్త వంతెన" అని పేరుపెట్టారు. వంతెన దక్షిణం వైపుద్వారం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికలో ఉత్సవంజరిగింది. అర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు. సుమారు 10 వేలమంది ప్రజలు హాజరయ్యారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. వి. సుబ్బారావు, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుకు పౌరసన్మానపత్రం సమర్పించారు. వంతెన నిర్మాణానికి సంబంధించిన నివేదికను కూడా అందజేశారు. హైకోర్టు ఈ పట్టణంలో ఉన్నప్పుడే, దీనిని నిర్మించవలసిన అవశ్యకత కనిపించిందనీ, అప్పుడు ఇంగునిమిత్తం ఒక సంఘాన్ని తయారుచేసి ప్రథమ పంచవర్ష ప్రణాళికలో చేర్చటం జరిగిందనీ తెల్పారు. రైల్వేశాఖ వంతెనను, రహదారులశాఖ వంతెనవద్దకు రోడ్లను నిర్మించడానికి పూనుకున్నాయనీ, అయినప్పుడు సుమారు 27½ శాతంతులఖర్చు భరించడానికి పురపాలక సంఘం అంగీకరించిందనీ ఆయన వివరించారు.

రహదారులశాఖ చీఫ్ ఇంజనీర్ శ్రీ రురాని ఇలా చెప్పారు. "ఈ వంతెన నిర్మాణానికి రు. 10 లక్షలు కేటాయించినప్పటికీ, పాడుపు చేయడానికి జాగ్రత్తగా ఆలోచించి పనిచేసినందువల్ల రు 6 లక్షలు 85 వే. తో పనిపూర్తి అయింది. ఈ విధంగా రు 3 లక్షలకు పైగా ఆదా అయింది. వంతెన దక్షిణం వైపున 7-8 అడుగులు, ఉత్తరం వైపున 588 అడుగులు పొడవు ఉన్నది. వంతెనపైన 24 అడుగుల వెడల్పున రోడ్డు, 6 అడుగు వెడల్పున కాలిబాటకన వెళ్ళే వారికోసం కనిపిన బాటలు ఉన్నాయి."

"రహదారుల శాఖలో సిబ్బంది తక్కువగా ఉన్నందువల్ల పనిభారం ఎక్కువగా ఉన్నది. అందువల్ల అదనంగా సిబ్బందిని నియమించాలి. తృతీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఇప్పుడు ఉన్న పనికి కాలాలకు రెట్లు పని ఉండే అవకాశం ఉన్నది."

"విద్యుచ్ఛక్తి నీటి పారుదల పథకాలను అమలు చేయటంతో పాటు రహదారులను కూడా అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది. ఈ కారణంగా తృతీయ పంచవర్ష ప్రణాళికలో లక్షలకొలదిగా 20 కోట్లు నిధులు యించింది. కేంద్ర ప్రభుత్వం రహదారుల కోసం రు 21 కోట్లు కేటాయించింది."

శ్రీ సత్యనారాయణరాజు తమ ప్రసంగంలో ఇలా అ

# కాంగ్రెస్ పాలనలో అవినీతి పెరుగుదల

## రాజమండ్రీ సభలో రాజాజీ విమర్శ

రాజమండ్రి, ఫిబ్ర 29: కాంగ్రెసు పార్టీ పరిపాలనలో ప్రభుత్వోద్యోగులు కీలుబొమ్మల మ్యూజియం, వెనుక బ్రిటిష్‌వారి హయాంలో పోలీసుశాఖ ఉద్యోగులు మాత్రమే లంచగొండులని పేరు పొందుతే, ఇప్పుడు అన్ని శాఖల ఉద్యోగులకు ఆపేరు వచ్చింది. స్వతంత్ర పార్టీ స్థాపకులు శ్రీ సి. రాజగోపాలాచారి నిన్న సాయంత్రం పురపాలక సంఘ స్టేడియం మైదానంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ విమర్శించారు.

సభకు శాసనసభ్యుడు శ్రీ ఎం. వి. శాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ పురాణం వేంకటరామయ్య ప్రార్థన శ్లోక పఠనంతో కార్యక్రమం ప్రారంభమైంది. స్వతంత్రపార్టీ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ లెజవాడ రామచంద్రారెడ్డి ప్రసంగించారు.

శ్రీ రంగా తమ ఉపన్యాసంలో, దేశానికి ముఖ్యమైన వ్యవహారాలలో పకోలంలో తీసుకున్నట్లు తీసుకుపోవ ప్రభుత్వం అవసరమున్నాయి. భారత భూభాగంపై చైనీయులు క్రమక్రమం జరిపిన ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విచారించారు. శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఈ నాడు మనదేశం విదేశాలకు సుమారు 6 వేల కోట్లు బుణపడి ఉన్నందుకు ఆందోళన వ్యక్తం చేశారు. రాజాజీ వాయకత్వాన్ని ఆర్థిక సంబంధమైన చిక్కులు తొలగిపోగలవని ఆశించారు.

శ్రీ రాజగోపాలాచారి తమ ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు.

"బ్రిటిష్‌వారి హయాంలో కాంగ్రెస్ పార్టీ ధోరణి తీవ్రమైనదిగా ఉండేది. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించేవరకే, పరిపాలనాభారాన్ని నిర్వహించే సోపానం ఆపరీక్షకే లేకపోయింది. అందువల్ల పరిపాలనలో అనేక తప్పుడుసులు వేశారు."

ప్రస్తుత స్వరూపాయం విజయవంతంగా కొనసాగుతుందని కాంగ్రెసు వారికి నమ్మకం లేదు. అయినా దానిని ప్రవేశపెట్టడానికి పదేపదే యత్నిస్తున్నారు. కోట్లాది ధనం విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నారు. ఈ ధనం అంతా అప్పుజేసి తెస్తున్నారా, లేక పన్నులు విధించి తెస్తున్నారా అనే విషయాన్ని గూర్చి ఆలోచించకుండా ప్రజలు దానిని తీసుకుంటున్నారు. ప్రణాళికలోని పథకాలను అమలు చేయటంలో వివిధ రాష్ట్రాల, జిల్లాల ప్రజలుపాటిలు పడటం విచారకరం. పేటిపల్ల ప్రభుత్వ ఖజానాలు, ప్రజలు చెల్లించవలసినవి పెరుగుతున్నాయి.

"ఈ వాడు అన్ని శాఖలకు చెందిన ఉద్యోగులకు భయపడవలసిస్తోంది. పరకులు ఉద్యోగులకువెరచి తమచిట్టా పుస్తకాలను దాచుకు నేందుకు ప్రయత్నిస్తున్నారు. బ్రిటిష్ వారికాలంలో ఉద్యోగు కు ఇప్పటికంటే ఎక్కువ అధికారాలు ఉండేవి. అయినప్పటికీ వారు వ్యక్తిగత వ్యవహారాలలో జోక్యం కలిగించకుండేవారు కాదు. అప్పుడు పోలీసు శాఖకు చెందిన ఉద్యోగులు మాత్రమే లంచగొండులని ప్రజలు అనుకునేవారు. కాని ఇప్పుడు ప్రతివారు, ప్రతి ఉద్యోగికి లంచం ఇవ్వవలసి వస్తోంది. కాంగ్రెసు పరిపాలనలో ఉద్యోగులు కీలుబొమ్మలయ్యారు. దేశంలో గాని, విదేశాలలోనే గాని ప్రజలకు ఎలాంటి అపాయం రాకుండా రక్షించే బట్టలయితే, పోలీసు పరిపాలన వచ్చినా వారు ఇష్టమే. కాని హామ్యవాదం పేరుతో నడిచే పరిపాలనమాత్రం ఉండరాదు. హామ్యవాద వ్యవస్థలో ప్రజలను ఖైదీలను చూసినట్లుగా చూస్తారు."

"అభివృద్ధి ప్రణాళికలపై కోట్ల కొలది రూపాయిలు ఖర్చు చేస్తున్నామని కాంగ్రెసు నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ డబ్బు కాంగ్రెసుపార్టీకి చెందినదికాదు. ప్రజలవద్ద అప్పుతీసుకొని వచ్చిన డబ్బు అది. త్వరలోనే అమ్మకం పన్ను, ఎక్సైజ్ సుంకం గా మారవచ్చు."

"ప్రభుత్వం చేస్తున్న అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. గతంలో చూస్తే దుబారాకు అలవాటు పడిన మనకి, అప్పుచేసి విలాసాలకు ఖర్చు పెట్టుతున్నట్లుగా ఉన్నది. దీని వల్ల దివాళాతీసటం తప్పదు. ఇటీవల ప్రభుత్వం ధనవంతులపై పన్నులు తగ్గించింది. వచ్చే ఎన్నికలకు కావలసిన నిధులు సేకరించటానికి ఇట్లా చేసింది."

"పంచాయతీలలో పార్టీ పద్ధతి ఎన్నికలు ప్రవేశపెట్టి కాంగ్రెసు వారు, విజాతీయతతో కూడిన గ్రామాలు జీవితి విధానాన్ని నాశనం చేస్తున్నారు. కూటములు జీవితంలో ఈ కలుషితాన్ని వ్యతిరేకించేందుకే స్వతంత్రపార్టీ నిర్మించింది. రాజకీయ పక్షాలు పంచాయతీలలోనికి, శాసన సభలలో వరకు పని చేయరాదు."

"స్వతంత్రపార్టీ నిర్మించగానే ప్రజలు హర్షించి నిట్టనిలువెత్తు దేశంలో అతి గొప్ప వాగ్దానం ఈ పార్టీ బలపడుతూ ఉండటం చూసి ఇది ఏదో వృద్ధులపార్టీ అని దవనంతులు పారి అసి అనటం ప్రారంభించారు. ప్రధానమంత్రి వృద్ధులయ్యారు; ఆయన నిర్వహకూడా వృద్ధుడే."

"కాంగ్రెసు పార్టీలో విషయాలు లేని వారు ఉన్నారు. స్వతంత్రపార్టీలో ఇతరవసులు ఉన్నవారు మాత్రమే చేరాలని కోరుతున్నాను. హ్యాతంత్ర్యోద్యమ సందర్భంలో గాంధీజీ ప్రజలకు బానిసత్వం నుంచి విడదీయవలసిందని హితవు చెప్పారు. ఇప్పుడు ప్రభుత్వ మన స్వతంత్రాన్ని" హాగోట్టు కోవాలని నేను ప్రార్థన చేస్తున్నాను"

శ్రీ శాస్త్రి వందన సమర్పణం చేశారు.

## వ్యాపారానికి దెబ్బ

### వర్తకుల సభలో రాజాజీ విమర్శ

అనకాపల్లి, ఫిబ్రవరి 29: "కాంగ్రెసు దేశంలో చాలావాటిని నాశనం చేస్తోంది. అందులో ముఖ్యమైనది వ్యాపారం" అని స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు ఒక బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగిస్తూ విమర్శించారు. సుమారు 10 వేలమంది వర్తకులు, వ్యవసాయదారులు పాల్గొన్నారు.

శ్రీ యన్. జి. రంగా అధ్యక్షత వహించారు. శ్రీ లెజవాడ రామచంద్రారెడ్డి పరిచయప్రసంగంలో రాజాజీతో విశేషాలను వివరించారు. ఆయన నిజాయితీగలవాడని ప్రశంసించారు. కాంగ్రెసు పాలనను దేశంలో పాగనీ నే అని శ్చిత పరిస్థితులు నిర్వహకలవని సూచించారు. శ్రీ రాజాజీ ప్రసంగిస్తూ చిన్న వర్తకులు నేర్పుగాను, నిజాయితీతో నడిపిస్తున్నారని, అయితే భారతీయ ప్రభుత్వ బుడ్జెట్ చూస్తే మాత్రం అంతా అవకతవకలుగాను, అక్రమంగా వున్నట్లు, కన్పిస్తుందనీ చెప్పారు. ఆ పద్ధతులే అనుసరిస్తే వర్తకులు త్వరలో దివాళాతీయగలడని హెచ్చరించారు. అందుకే ప్రభుత్వం మారాలని స్వతంత్రపార్టీ కోరుతోందని వివరించారు. ప్రభుత్వం తన పనులు తానే చూసుకుంటూ, ఇతరులుకూడా అలాగే చూసుకోగల్గేట్లు చేయాలని తమ అభిప్రాయం వెల్లడించారు. బలమైనపార్టీ నిర్మాణం జరగితేగాని కాంగ్రెసు అధికారంనుంచి తప్పుకోదని చెప్పారు. కమ్యూనిస్టులు చెనేపని కాంగ్రెసే చేస్తోందనటానికి ఇక కమ్యూనిస్టులు తమ పార్టీని రద్దుచేసేస్తారని తాము అనుకుంటున్నట్లు తెలిపారు. పరిల పెరుగుదలకు ప్రభుత్వమే కారణమని విమర్శించారు. త్వరలో రైలు రవాణా ఛార్జీలు పెరగనున్నవని, ఇంకా బోలెడుపన్నులు విధిస్తారని చెప్పారు. స్వేచ్ఛా వాణిజ్య వ్యాపారాలు కొనసాగుతోందని వారంతా స్వతంత్రపార్టీకి అండగా నుండాలని విజ్ఞప్తిచేశారు.

## పౌరసన్మానం

పాకాలంత్రం పౌరసన్మానంజరిగింది. శ్రీ దాడి బోగలింగం స్వాతంత్ర్యతిరిందివారు. శ్రీ రాజాజీ సమాధానమిస్తూ తమ కృషికి విశాఖజిల్లా బాగా సహకరిస్తుందని ఆశిస్తున్నామన్నారు. కమిషనరు సక్రమమైన పన్నులు విధించి పట్టణ పారిశుద్ధ్యం కాపాడి, అభివృద్ధిపనులు నిర్వర్తించాలని సూచించారు. పురపాలకులను నష్టపెటి డబ్బు చేసుకోవటంతగదని సూచించారు. పురపాలనలో రాజకీయాలు ప్రవేశపెట్టవద్దని కోరారు.

అమెరికా జానపద గాయకబృందంవారు ఆదివారంరాత్రి మద్రాసులో పిల్లల థియేటర్‌లో అతిహృద్యమైన కార్యక్రమాన్ని ప్రదర్శించారు. (ఎడమనుంచి) సిస్కో హూస్టన్, సానీ పెర్రీ, మేరిలిన్ చైల్డ్, బ్రౌనీ మెక్‌ఫీ.

# రాళ్లపల్లి అనంతకృష్ణశర్మకు గానకళా ప్రపూర్ణ బిరుదు

## సంగీత నాటక అకాడమీ బహూకృతి

హైదరాబాదు, ఫిబ్రవరి 29: సంగీతప్రియులైన సదస్యులు, విద్వాంసులు, రసూరమి రెండువేలమంది సమక్షంలో ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ నిన్న సాయంత్రం శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మకు "గాన కళా ప్రపూర్ణ" బిరుదు ప్రదానం చేసింది.

అకాడమీ అధ్యక్షులు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజు కోరిక పై ప్రదేశ్ శాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు శ్రీ అనంతకృష్ణశర్మకు శాలువా కప్పి పుష్పమాలాలంకృతులను చేసి నమస్కరించారు. శ్రీ కృష్ణమాచార్యులు శ్రీ శర్మకు తమ ఆశీస్సులందచేశారు. ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ప్రఖ్యాతి వాయులైన విద్వాంసులు శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు, శిర్కగారిని గౌరవించటంవల్ల అకాడమీ తనను తాను గౌరవించుకుంటున్నదన్నారు.

ఈ నెల 25 నుంచి నిన్న టివరకు వాలుసగోలులు అకాడమీ ఆధ్వర్యాన కర్నాటక శాస్త్రీయ సంగీతంపై నిర్వహించిన గోష్ఠికి శ్రీ రాళ్ళపల్లి అధ్యక్షత వహించారు. ఏడేటా సంగీత నృత్య నాటకకళలపై గోష్ఠులు జరపించడానికి అకాడమీ నిశ్చయించినపక్షాన, ప్రతి సంవత్సరం అధ్యక్షత వహించిన విద్వాంసుని సత్కరించి బిరుదు ప్రదానం చేయాలని కూడా అకాడమీ అభిలాష అని అధ్యక్షులు శ్రీ రాజు చెప్పారు. ఆయన ఇంకా ఇలా అన్నారు.

"ఆంధ్రదేశంలో కర్నాటక శాస్త్రీయ సంగీతంపై అభిరుచి గలదని అపవాదు ఒకటి వుండేది. నిన్నటివరకు నాకుకూడా ఈ అభిప్రాయం వుండేది. సుమనుసంగీతం, లలితసంగీతం, సినిమా సంగీతం-ఇవంటేనే ఆంధ్రులకు అభిమానమని, ఇటువంటి ఉత్సవాలను జరపనిశేషంగా ఆదరించరని సందేహిస్తూ వచ్చాను. ఇప్పుడు ఆ సందేహంతొలగిపోయింది. ఈ నాలుగు రోజుల్లో జరిగిన సభలకు వేలకొలదిగావచ్చి జనం ఆనందించారు. లోపం వుంటే అది నివేదారిలో లేదని, చినిపించేవారిలోనే ఉండివుండాలనిర్ణయానికి వచ్చాను."

"ఇంతపెద్ద ఎత్తున ఈ సభలకు ధనవ్యయం చేసినందుకు ప్రభుత్వం నిర్ణయించినందుకు ప్రభుత్వం వారి విమర్శకులలోను గాబలని వస్తుందేమోనని భయపడ్డాను. సభలు జయప్రదంగా ముగిశాయి. ప్రభుత్వం చేసేఖర్చులో ఇదే పంతో పదాయకమయిన ఖర్చు అనే నిశ్చయం నాకిప్పుడు కలిగింది."

"అకాడమీ అధీనంలో వున్న స్వల్ప ధనంతో సముచిత రీతిని విద్వాంసుల నిందరిని సత్కరించడం సాధ్యంకానందుకు నేను విచారిస్తున్నాను. విద్వాంసులందరికీ, ప్రతినిధిగా పెద్దలు శ్రీ కొ. కృష్ణాచార్యులను సత్కరిస్తున్నాం."

శ్రీ కాళేశ్వరరావు ఇలా అన్నారు:

"సంగీత సాహిత్యాలకు ప్రాధాన్యం లేనిభావ, దేశం, అనాదరక మైనవి. ఈ రెండూ మనదేశంలో అనాదినుంచీ గౌరవం పొందుతున్నవి. ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాతి మన రాష్ట్రంలో గానకళా పునఃప్రతిష్ఠకు పూనుకున్నాం. అన్నమాచార్యుల కీర్తనలను సేకరించి ప్రచురిస్తున్న శ్రీ అనంతకృష్ణశర్మ ఈ రెండింట పూజ్యస్థానం సంపాదించుకున్నారు."

శ్రీ ద్వారం వెంకటస్వామినాయుడు ఇలా అన్నారు:

"నేను మైసూరు వెళ్ళినప్పుడు ముందు రాళ్ళపల్లి వారి దర్శనం చేసుకుని తరువాత మహారాజావారి దర్శనానికి వెళ్ళేవాడ. వారు పరిపాటిగా వుండేది. సంగీతం, సాహిత్యం ఈ రెండూ సరస్వతీదేవి అనుగ్రహ ఫలితాలే. రెండు కళల్లోను వారు పాండిత్యం సంపాదించారు. సంపూర్ణ సరస్వతి వారిని ఆవహించింది. వారి యోగ్యతను వర్ణించి చెప్పడానికి నేను అర్హుణ్ణి కాను. అకాడమీ సభ్యులు వారిని గౌరవించడం కంటే తమను తాము గౌరవించుకున్నారనటం సమంజసం."

శ్రీయుతులు అనంతకృష్ణశర్మ, కొత్త కృష్ణాచార్య, స్థానం నరసింహారావుకూడా ప్రసంగించారు.

ఈ గోష్ఠి సందర్భంలో గత వాలుసగోలులగా ప్రేక్షకులను అలరించిన ఈ క్రింది విద్వాంసులనుకూడా అకాడమీ సత్కరించింది.

శ్రీయుతులు కొత్త కృష్ణాచార్యులు, ద్వారం వెంకటస్వామినాయుడు, ఈనుని శంకరశాస్త్రి బాల, మురళీకృష్ణ, నోరి నాగభూషణం, కోలంక వెంకట్రాజు, వింజమూరి శ్రీనివాసాచారి, కోవ్విడి హనుమంతరావు, అట్లూరి వెంకటేశ్వర్లు, అన్నవరపు రామస్వామి, డి. రామమోహనరావు, బి. హెచ్. లక్ష్మీనారాయణ, యన్. మధుసూదనమి, యం. యస్. బాలసుబ్రహ్మణ్యశర్మ, మధర్ల లక్ష్మీనరసింహశాస్త్రి అరి. తుప్పా వ్యాసమి. శ్రీమతి మంతీ పద్మావతీదేవి, శ్రీమతి వి. బి. కనకదుర్గ, శ్రీమతి రత్నమాల.

శ్రీ వింజమూరి వరదరాజ అయ్యంగారు ఈ గోష్ఠికి సమాధానకర్తగా వ్యవహరించారు.

## పరంగలు ఇంజినీరింగ్ కళాశాల

### ప్రిన్సిపాల్‌గా శ్రీ హార్డికర్ నియామకం

హైదరాబాదు, మార్చి 1:—చీఫ్ ఇంజినీరు (వరంగల్) శ్రీ జె. పి. హార్డికర్‌ను వరంగల్లులోని కేంద్ర ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ గా నియమించినటు తెలుస్తోంది.

శ్రీ యల్. వెంకట కృష్ణయ్యగారు కంట్రాక్టులు మీద నలో సంవత్సరంనాటి ప్రత్యేక ప్రధాన ఇంజినీరుగా నియమించారు.

# అమెరికావస్తువులకొనుగోలు పట్ల భారతవర్తకుల ఆసక్తి

## వాషింగ్టన్‌కు వాణిజ్య ప్రతినిధివర్గం నివేదిక

వాషింగ్టన్, మార్చి 1: అమెరికా వాణిజ్య సంస్థలతో కలిసి వ్యాపారం చేయడంలోనూ, లైసెన్సింగ్ యేర్పాట్లనుగురించి కొనడంలోనూ, భారతీయ వర్తకులు ఎక్కువ ఆసక్తిచూపుతున్నారని, ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్న తమ వాణిజ్య ప్రతినిధివర్గం ప్రాథమిక నివేదిక పంపిన తర్వాత అమెరికా వాణిజ్యశాఖ ప్రకటించింది.

ఈ ప్రతినిధివర్గం డైరెక్టరు, వాణిజ్యశాఖలో వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాల విభాగం డైరెక్టరు అయిన శ్రీ జేమ్స్ మెక్‌వల్లీ, భారతీయ వర్తకులు, అమెరికన్ వ్యాపారసంస్థలకు చాలా కర్తవ్యమైన ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలియజేశారు.

"భారతలు ఎక్కువ వైనా సరే అమెరికా వస్తువులంటే భారతీయ వర్తకులకు మోజుగా ఉంది. పరుకు వాణ్యమైనవి అవడం పాంకేతిక పరాయం అందుబాటులో ఉండటం ఇందుకు కారణం.

"మందులు, రసాయనిక ద్రవ్యాలు, కాగితం మోటారుకార్లు ఇత్యాదులలో భారత అమెరికన్ సంస్థల ఉమ్మడి కృషికి ధోరణి అనుకూలంగా ఉంది" అని వాణిజ్యశాఖ వెల్లడించింది.

శ్రీ రాజేశ్వర్ స్థానే శ్రీ అబ్దుల్ సలాంఖాన్‌ను పోలీసు డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్ లైసెన్సింగ్) గా నియమించారు.

## హంపీక్షేత్రంలో యాత్రికులవసతి గృహం

బళ్ళారి, ఫిబ్రవరి 15: విజయనగర సామ్రాజ్య వైభవాన్ని వివరించే శిథిలాలను చూచేందుకు హంపీకి వెళ్ళేవారికోసం ఆధునిక సౌకర్యాలతో విశ్రాంతి గృహం నిర్మించేందుకు రు. 1.25 లక్షలు భారత ప్రభుత్వం మంజూరుచేసినదని తెలిసింది. హంపిలోని విశేషాలన్నీ తెలిసినవారిని యాత్రికుల వసతికొరకు నియమిస్తారు. హంపిలో ప్రారంభించిన పురాతనవస్తుశాఖ వస్తుప్రదర్శన మందిరాన్ని ఇకముందు కూడా అక్కడ ఉండనిచ్చి అభివృద్ధి చేస్తారని కూడా తెలిసింది.

## చెన్నారెడ్డి ప్రభృతుల కాంగ్రెస్ ప్రవేశం

### శాసనసభపార్టీ ఆమోదముద్ర

హైదరాబాద్, ఫిబ్రవరి 29:— స్వతంత్రపార్టీ సభ్యులుగా వుండిన డాక్టరు యం. చెన్నారెడ్డి, మరో 8 మంది శాసనసభ్యులను ఒక పరిషత్ సభ్యుని పార్టీలో చేర్చుకుంటూ కాంగ్రెస్ వర్గమువారు చేసిన నిర్ణయాన్ని శాసనసభా కాంగ్రెసు పక్ష సర్వసభ్య సమావేశంవారు ఆమోదించారు.

నేటి సమావేశమునకు హాజరయిన వారిలో మాజీ మంత్రి శ్రీ కె. ఓబుల రెడ్డి, మాజీ డిప్యూటీమంత్రి శ్రీ అరిగె రామస్వామి, శ్రీ యం. రాజేశ్వరరావు, శ్రీ బి. వి. సుబ్బారెడ్డి వున్నారు.

ఉప సభాపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించే అధికారమును పార్టీ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు ఇచ్చారు.


శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

సంపూర్ణ తూర్పు ఉత్తర పశ్చిమదేశ యాత్ర

భూప్రదక్షిణం: 7500 మైళ్లు!! 75 రోజులు!!! 65 క్షేత్రములు!!!!

20-4-60 తేదీన రెండు రైలుపెట్టెలతో జగన్నాథం, కాశీ, బదరీ, కేదారీ, పంచద్వారకలతో, పంచజ్యోతిర్లింగములతో 65 క్షేత్రములు దర్శనీయములు. బదరీ - కేదారీ - రామఝాను బస్సునారీలు, రెండుపూటల బ్రాహ్మణ భోజనంతో సహా టిక్కెట్టు 1 కి రూ. 400 లు. రెండో సీట్లు మాత్రమే గలవు.

వివరములకు: కె యస్. చౌదరి, బి. ఏ., తిరుపతి, చిత్తూరు జిల్లా


# చిత్తుకాగితాలుగా ప్రభుత్వ రికార్డుల అమ్మకం

## నౌకర్ల తొలగింపు: కోర్టులో విచారణ

హైదరాబాదు, మార్చి 1: గత జూన్‌లో ఖమ్మంజిల్లాలో ప్రభుత్వ రికార్డులను మార్కెట్లో చిత్తుకాగితాలుగా అమ్మివేయటం నిజమేనని, ఇందుకు బాధ్యులయిన నౌకర్లపై అభియోగాలు దాఖలుచేశామని వాళ్లకి, తాత్కాలికంగా పనినుంచి కూడా తొలగించామని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య నేడు శాసనసభలో శ్రీ భొట్టం శ్రీరాములు మూర్తికి చెప్పారు. "వీరిని ఇప్పుడు ఖమ్మం మున్సిఫ్-మేజస్ట్రేటు విచారిస్తున్నారు. అమ్ముడుపోయిన కాగితాలు, రికార్డులో చాలావాటిని తిరిగి స్వాధీనం చేసుకోవటం జరిగింది. అవి కొన్ని పరకుడు నటేని ఎవరికో ఇచ్చేశాడట" అని వివరించారు.

నెల్లూరుజిల్లా ఫిరోజిపేటలో X తేదీ ఆగస్టులో శ్రీ నీలి నరసింహారావు కుటేరయా వ్యాధివలన మరణించాడని తేలిందనీ, ఆయన కుటుంబం దర్యాప్తు పెట్టకుంటే పరిహారం గురించి పాసుభూతితో పరిశీలిస్తామని శ్రీ వాసిలాల ప్రశ్నలకు సమాధానంగా తెలియజేశారు.

## చెంచుల ముఠాపై కాల్పులు

### ఒకరి మృతి: పోలీసులకు గాయాలు

హైదరాబాదు, మార్చి 1: కర్నూలుకు పశ్చిమంగా వున్న భాగేశ్వరం గ్రామంలో గత నెల 27వ ఒక చెంచుల ముఠాపై పోలీసులు కాల్పులు చేయగా ఒకరు మరణించారు. ఈ శ్వర ఉత్సవాల సందర్భంలో ఈ సంఘటన జరిగింది.

ఉత్సవాలకు ఒక సబ్‌ఇన్‌స్పెక్టరు, ఒక హెడ్ కాన్‌స్టబుల్, ఐదుగురు కాన్‌స్టబుల్స్, బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పాతికమంది చెంచులు త్రాగి ఆలయావరణలో ప్రవేశించి యాత్రికులకు ఇబ్బంది కలుగజేయసాగారు. ఆవరణ నుంచి వెళ్ళిపొమ్మని చెంచులను ఇన్‌స్పెక్టరు ఆజ్ఞాపించారు. కాని వారు వినక రాళ్ళు రువ్వారు. పోలీసుల లాఠీ ప్రయోగం వ్యర్థమైంది. దానితో వారు మరీ రెచ్చిపోయారు. ఇన్‌స్పెక్టరుకు గాయాలు తగిలాయి. ఒక పన్ను కూడా వూడిపోయింది. ముగ్గురు కాన్‌స్టబుల్స్‌కు కూడా గాయాలయినాయి. పరిస్థితి విషమిస్తున్నదని గ్రహించి పోలీసులు కాల్పులుజరిపారు. ఒకరు చనిపోయారు, తతిమా వారు పారిపోయారు. (స్వ. వి)

డిప్యూటీ పోలీసు కమిషనర్ లాండ్ అండ్ ఆర్డరు (హైదరాబాద్ నగరం) శ్రీ ఎస్. వేణుగోపాలరావు మార్చి 1 నుండి 3 నెలలు శెలవు మంజూరు చేశారు. ఈ స్థానానికి శ్రీ టి. వి. రాజేశ్వర్‌ను నియమించారు.

# భవిష్యత్తుయొక్క ముందు చూపు



1894 లో ఇండియా-చైనా-జపానుల మధ్య వడచుటకు జంషెడ్జీ టాటా వలన ప్రారంభింపబడిన "టాటా లైను" భారతీయ ఓడల ప్రథమ సంస్థలలో ఒకటి. నరకుడు మోయుటకగు భారీ విషయములో విదేశీయ ప్రతిద్వంద్వి సమూహములు నిర్దయతోకూడిన యుద్ధము చేయుటకో, ఈ "టాటా లైను"కొద్ది వెంట మాత్రమే నిలబడగలిగినది. అయినప్పటికీ, దాని స్వల్ప జీవితముతో జాతీయ వర్తక ఓడల అవసరమును గుర్తించ వీలయినది—కాని, మన దేశమునకు స్వరాజ్యము లభించువరకు ఆ లక్ష్యము వైపు అధిక పురోగమనము సాధ్యమవలేదు

జంషెడ్జీ స్థాపించిన తదితర సంస్థలకు జయము లభించిన మాదిరి, ఈ పరాజయము గూడా నూత్న పారిశ్రామిక భారత దేశమును నిర్మించుటకు ఆతడు ఎడతెగక చేపట్టిన పెక్కు పథకములందు ఆతడు కనుపర్చిన ధైర్యమునకు, ముందు చూపునకు చక్కటి నిదర్శనము.

జే. ఎన్. టాటా
మార్చి 3, 1839 — మే 19, 1904

స్థాపకులైన జంషెడ్జీ నసర్‌వాన్జీ టాటాయొక్క 121 వ జన్మవార్షికోత్సవ సందర్భమున టాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

TWTN 213


గ్రీన్ కోలినోస్

గుణవంతమైన క్లోరోఫిల్‌తో గూడిన టూత్‌పేస్టు మీ పళ్లను అతి తెల్లగాను, అతి మెరుపుగాను వుండునట్లు శుభ్రపరచును.

గ్రీన్ కోలినోస్ టూత్‌పేస్టు మీ పళ్లను అతి తెల్లగాను అతి మెరుపుగాను వుండునట్లు రూడిగా శుభ్రపరచును—అదనంగా దంతక్షయము, దుర్వాసన లేకుండా కాపాడును. గ్రీన్ కోలినోస్‌లో రహస్యమేమనగా గుణవంతమైన క్లోరోఫిల్‌గల అధిక నురుగు. ఇది అతి పన్నుల సందుల్లోకి చొచ్చుకొనిపోయి, మీ పళ్లను ఆరోగ్యవంతముగాను మెరిసే తెల్లగాను వుంచును.

ఎల్లప్పుడూ గ్రీన్ కోలినోస్ అడగండి

Registered User:
GEOFFREY MANNERS & CO. PRIVATE LTD.


# బీహారు శాసనసభనుంచి 39 మంది గెంటివేత

## ప్రతికూలపక్ష సభ్యులు సభాపతి ఉత్తరువును ధిక్కరించిన ఫలితం

పాట్నా, ఫిబ్రవరి 29:- బీహారు శాసనసభ సభాపతి నేడు 39 మంది ప్రతికూల పక్ష సభ్యులను మార్షల్‌చేత బయటికి గెంటించారు. ఇటా గెంటించబడిన వారిలో ప్రతికూలపక్షనాయకుడు శ్రీ ఎస్. కె. బాగే కూడా ఒకరు.

ప్రజా సోషలిస్టు పార్టీ సభ్యులొకరు తెచ్చిన వాయిదా తీర్మానానికి సభాపతి అనుమతి నిరాకరించటంతో గలభా ప్రారంభమైంది. ప్రతికూల పక్ష సభ్యులు సభా కార్యక్రమం జరుగకుండా నూటి నూటికీ అడ్డం తిరగటం మొదలుపెట్టారు.

భోజన విరామానంతరంకూడా వారు సభాపతిని ధిక్కరించడం పొగగా ఒకరి తర్వాత ఒకరిని గట్టించి చేయడం జరిగింది. ఒక ప్రజా సోషలిస్టు సభ్యుని ఇష్టాశి ఇక సభలోకి మంత్రి రారాదని కూడా ఉద్బోధ చేశారు.

ఇట్లా మార్షల్ చేత సభ్యులను గెంటించేందుకు నిరవధికంగా మరి ఇద్దరు ప్రతికూలపక్ష సభ్యులు పదినుంచి నిష్క్రమించారు.

సమస్యలపై ప్రభుత్వం తమ నిర్ణయాలు తీసుకోవటానికి మార్చాలని, మంత్రివర్గం పదవులనుంచి తొలగాలని, తక్షణం ఎన్నికలు జరపాలని నిర్ణయించాలనికూడా తీర్మానించారు. (స్వ. వి)

# హైవేస్ ఉద్యోగుల సమ్మె వాయిదా

విజయవాడ, ఫిబ్రవరి 28: ఆంధ్రప్రదేశ్ రహదారులశాఖ సిబ్బందిసంఘం "ట్రాన్స్‌పోర్టు అండ్ పెట్రోలియం వర్కర్స్ యూనియన్" ఇచ్చిన సమ్మె తాఖీదుపై యీసంఘాల ప్రతినిధులు ఈ నెల 24 వ పంచ్రంపులకు కార్మికులోద్యోగి ఆహ్వానించారు. హైవేస్ శాఖ కార్మికులను భాగంచేయడానికి సంబంధించి చీఫ్ ఇంజినీరు ప్రభుత్వానికి నివేదికపంపారనీ, ప్రభుత్వం తుదినిర్ణయం చేయవలసి వున్నదని డివిజనల్ ఇంజినీరు తెలిపారు. ఉద్యోగ సంబంధాలకు సంబంధించి ఏప్రిల్ నెలాఖరుకు తాము నివేదికను ప్రభుత్వానికి పంపగలమనికూడా ఆయనచెప్పారు.

పి. బ్యు. డి., విద్యుచ్ఛక్తి కార్మికులతో పాటు సమ్మెలోకి జీతాలను, ఆ కార్మికుల కిచ్చిన నోటీసులు అమలుచేయవలసిన దానికి సంబంధించి తమకు తెలియదని వేతనసంఘం రెండవ భాగం నివేదికసరించి చీఫ్ ఇంజినీరు వ్రాస్తానని తెలిపారు. ఈ పరిస్థితుల నృష్ట్యా సమ్మెనోటీసును ఉపసంహరించుకోవలసిందని సూచించారు.

ఈ ఉద్యోగులసంఘాలు సమ్మెనోటీసు ఉపసంహరించుకోగా పని, అయితే ప్రభుత్వానికి తరువాత వ్యాఖ్యానించి. ఈలోగా ప్రభుత్వంవారు రాయబారం పంపాలని తీర్మానించారు.

# పరిశ్రమ

## ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంస్థ

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 5 నుండి 8 వరకు పరిశ్రమ నిర్వహించనున్నారు. ఈ పరిశ్రమ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య గారు హాజరవుతారు. ఈ పరిశ్రమ ప్రారంభోత్సవానికి ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి గారు అధ్యక్షత వహిస్త

## గంటల పంచాంగం

వికారినామ సం॥ ఫాల్గున శు॥ షష్ఠి 1960 సం॥ మార్చి 3 గురువారం గు॥ షష్ఠి రా॥ 1-9 భరణి 14-40 వ॥ శూ॥ రా॥ 5-27 ల 5-44 కు. శు॥ సప్తమి మార్చి 4 శుక్రవారం శు॥ సప్తమి రా॥ 8-28 కృత్తిక 17-14 వర్జ్యం లేదు.

# ఆంధ్రపత్రిక

ఉపలియివి యొనరింపని
వరవరి యుపాయము తన మనంబున కగు దా
నొరుంబుత పని పేయకునికి
కరాయణము పరమదర్మపథముం కెల్లన్
(సుభాషితము)

వికారినామ సం॥ ఫాల్గున శు॥ షష్ఠి
గురువారం

## ప్రజారోగ్య పథకం

శ్రీ పి. వి. జి రాజు రాష్ట్ర ఆరోగ్యమంత్రిఅయినప్పటినుంచి ప్రజారోగ్యానికీ. వైద్యవిద్యకు సంబంధించిన విషయాలలో కొత్త ఆసక్తితో ఆలోచనలు చేస్తున్నారు. తమ అధీనంలో వున్న శాఖలలో నూతన ఉత్సాహం కలిగించాలని పట్టుదలతో పని చేస్తున్నారు. ఇది ఎంతయినా సంతోషించ వలసిన విషయం

ప్రజారోగ్య సంరక్షణకు వారు ఆలోచిస్తున్న పదిహేనేళ్ల పథకం ఎంతవరకు ఆచరణసాధ్యమన్న ప్రశ్న ఉదయిస్తున్నది.

దేశంలో తలసరి ఆదాయం రోజుకు పది అణాలు కూడ సరిగా లేదని గహిస్తే, నెలకు రూపాయిచొప్పునగాని, సాలుకు రు 10 లు గాని చందా ఇవ్వగలిగిన కుటుంబాలు యెన్నో ఉన్నట్లు తేలదు.

బడ్జెట్‌లో వైద్య సౌకర్యాలకు కేటాయిస్తున్న 7½ కోట్లను మించకుండ ఈ ఆరోగ్య పథకాన్ని అమలు జరపవచ్చునని మంత్రి భావిస్తున్నారు గాని అది సులభసాధ్యం కాదే మోననిపిస్తుంది. ఏడున్నరకోట్లూ ఒక్క ఈ వైద్య సంఘాలకే (శ్రీ రాజు గూడించినవి) వినియోగిస్తారని ఎక్కడ వున్నది? పైగా అది అసాధ్యం కూడ. ఇప్పుడు ఈ ధనంతో నడిపిస్తున్న యితర కార్యక్రమాలకు, చేస్తున్న సహాయాలకు డబ్బు ఎక్కడినుంచి వస్తుందో కూడ ఆలోచించాలి.

ఇందులో మరొక విషయం వున్నది వెయ్యి కుటుంబాలకు ఒక వైద్య సంఘం వుంటే సరిపోతుందా? కుటుంబంలో కనీసం ఐదుగురు సభ్యులు వుంటారని అంచానా వేస్తే వెయ్యి కుటుంబాలలో ఐదువేల మంది సభ్యులు అవుతారు. ప్రజలు విరాళం ఇచ్చే 10 వేలు, ప్రభుత్వం ఇచ్చే 10 వేలు కలుపుకుని మూడ్నే నెలకు మనిషికి రు. 0-5-4 ల విలువగల సహాయం మాత్రమే లభిస్తుంది. ఇందులోంచి వైద్యుల జీతాలు మొదలైనవి తీసివేయవలసి వుంటుంది. అప్పుడు సహాయం ఇంకా అల్పమౌతుంది. అంతేగాక, కుటుంబాలలో అన్నీ ఒకే రకమైన ఆర్థికస్థితిలో వుండవు. కొందరు స్థితిపరులు, కొందరు లేనివారు వుంటారు. అప్పుడు ఏమీ లేనివారికి ఇది భారంగా వుండడమేగాక ఇతర వైద్యసహాయాలకు కూడ దారి తీయవచ్చు. ఇంతమాత్రాన పథకం నుంచి దిగకూడదని అర్థం చెప్పకూడదు. పథకం సదుద్దేశంతో, నిజాయితీతో చేపట్టినదనడంలో సందేహం లేదు. అది మరికొంత ఆచరణసాధ్యమై వుండాలనే ఎవరైనా అభిలషించేది.

ఇది ఆచరణయోగ్యం కావాలంటే, సంఘాలు చిన్నవిగా వుండాలి; ఐచ్ఛికంగా ఏర్పడాలి. సాలుసరి నాలుగు లేక ఐదువందల రాబడిని పరిమితిగా పెట్టి వారివద్దనే చందాలు వసూలు చేస్తే బాగుంటుంది వైద్య సహాయం చందాలు కట్టగలిగిన వారికీ, కట్టలేనివారికీ అందరికీ అందుబాటులో వుండాలి. ధనవంతులవద్దనుంచి ఈ ధర్మ కార్యానికి ఎక్కువగా విరాళాలు సేకరించవచ్చు. ఆవిధంగా ఎంత మొత్తం వసూలైతే అంత మొత్తాన్ని ప్రభుత్వం ఈ సంఘాలకి ఇవ్వవచ్చు. ఇప్పుడు వైద్యులలో చాలామంది ప్రైవేటు ప్రాక్టీసు అంతగా లేదని వైద్య మహాసభ అధ్యక్షులు డా॥ పి. ఎస్. గిరి అంటున్నారు గనుక వైద్యులుకూడా ఈ సంఘాలలో చేరి తగినంతగా విరాళాలను ఇచ్చి సేవకు ప్రతిఫలం పొందుతూ పని చేయవచ్చు. అప్పుడు వారికి ఈ సంఘాలలో వైద్యం చేయడంలో ఆసక్తి వుంటుంది. అప్పుడు ఈ సంఘాలు ప్రభుత్వ యాజమాన్యానగాక, ప్రజల, వైద్యుల పరస్పర సహకారంతో ఐచ్ఛికంగా పనిచేసే వీలు ఏర్పడుతుంది.

పోతే వైద్య విద్యా వ్యవహారంలో వున్న లోపాలను శ్రీ పి. వి. జి. రాజు చక్కగా గ్రహించారు. ఇటీవల వారు కర్నూలులో ప్రసంగిస్తూ ఈ విషయాన్ని బాగా విశదం చేశారు. కులాల ప్రతిపదికను బట్టి సీట్లు ఇవ్వడం, ప్రజారోగ్య వ్యవహారంలో ప్రాంతీయ తత్వాన్ని చొప్పించడం మొదలైన దోషాలు శ్రీ రాజు హయాములో తొలగిపోగలవని ఆశించడంలో తప్పులేదు.

## భద్రాచల పునరుద్ధరణ

అనాదిగా ఆంధ్రుల తీర్థయాత్రాస్థలాలు భద్రాచలం, శ్రీశైలం, తిరుపతి. వేనకు వేల భక్తులు ఏటా యీ స్థలాలను అనేక వ్యయప్రయాసలు కోర్చి దర్శించుకొని తమజన్మ ధన్యమైనట్లు భావిస్తున్నారు. ఈ మూటిలో తిరుపతి దేశదేశాలనుండి వచ్చే ధనవంతుల ఔదార్యంతోనూ, అక్కడ చాలా కాలంగా నడుస్తున్న కార్యకలాపాలతోను యాత్రికులకు కావలసిన అనేక సౌకర్యాలతో జనాన్ని ఎక్కువగా ఆకర్షిస్తున్నది.

అలాగే మిగతవానికి కూడ, కొంత సుగమ గమ్యములుగా, నడుపాయాలు కలిగా చేయవలెనన్న కృషి దేవాదాయ ధర్మాదాయ శాఖవారు ప్రభుత్వ ప్రోత్సాహంతో, ఉదారుల విరాళాలతో ముమ్మరంగా ఇటీవల కొనసాగిస్తున్నారు. ఇందు మూలంగానే శ్రీశైలం పూర్వపు రోజులలో కష్టసాధ్యమైన తీర్థయాత్రగా ఉన్నదల్లా కొంతసులువుగా మారుతున్నది. అనేకంగా సత్రాలు, విద్యుత్సౌకర్యాలు, మంచినీళ్ళ వసతి, రోడ్డులు, బస్సులు ఏర్పాటవుతున్నవి.

అలాగే భద్రాచలం పునరుద్ధరణకై, యాత్రార్థులకు కావలసిన సౌకర్యాలను కల్పించుటకై దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ పైడి లక్ష్మయ్యగారు కొంతకాలంగా ప్రయత్నిస్తున్నారు. ఇది కొంత పెద్దమెత్తున సాగితేగాని నడుకూడని పని. తిరుపతిపలె ధనాదాయంకల ఆలయం కాదిది; శ్రీశైలంవలె ఇతర భాషాంతాలను ఆకర్షించునదికూడ కాదు.

అందుకై మంత్రి శ్రీ చంద్రమౌళిగారు ఒక కమిటీని నియమించి, ఉద్యోగ మనస్కులు విరివిగా విరాళాలిచ్చి ఈ కృషికి తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పూర్తిగా తెలుగువారిపై ఆధారపడవలసిన ఈ భద్రాచలంలో చేయవలసిన పనులు చాలా ఉన్నవి; ఒక పూర్వవలసిన నదుపాయాలు అనేకం ఉన్నవి. శ్రీశైలంలోవలెనే తిరుపతి దేవస్థానం వారు కూడ ఈ ఆలయస్థల సముద్ధరణలో తోడ్పడవచ్చును. అవన్నీ ఉన్నా, ముఖ్యంగా ధనవంతులైన ఉదారులు చేతికొంది విరాళాలిచ్చి పెంపొందించుకొనవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

భద్రాచలం తెలుగు జీవితంతో పెనవేసుకొనిపోయిన దివ్యస్థలం. రామదాసు కీర్తనలతో ప్రతిధ్వనించిన పుణ్యభూమి. గోదావరీ ప్రవాహంతో పునీతమైన తీర్థం. ఇలాంటి ఆంధ్ర క్షేత్రాన్ని అన్నివిధాలా చక్కని తీర్థంగానే కాక, అందఱకూ అనువైన యాత్రాస్థలంగా కూడ అభివృద్ధిచేయవలసి ఉన్నది. అన్ని వసతులూ సమకూరితే ఏటా ఒకమాటు కాక, సర్వదా కావలసిన వారు వెళ్ళి, ప్రకృతి సౌందర్యపరత స్థలంలో కొన్నాళ్ళు నివసించి మనశ్శాంతిని పొందే హాయిగా తిరిగివచ్చుటకు కూడ నుంచి వీలేర్పడుతుంది. అట్లా పెంపొందినకొలదీ అక్కడి ఆదాయం పెరిగి మరింతగా నడుపాయాలను సమకూర్చుటకూ వీలవుతుంది.

ఆంధ్రదేశంలోని ఉదారులెల్లరూ శ్రీ చంద్రమౌళిగారి విజ్ఞప్తిని ముదలకించి ధారాళంగా విరాళాలిచ్చి ఈ మహత్కృషికి దోహదం చేయగలరని ఆశిస్తున్నాము.

# వేసవి రాకముందే అగ్నిప్రమాదాల బెడద

హైదరాబాదు, మార్చి 1: వేసవి సమీపిస్తున్నకొద్దీ ఆంధ్ర ప్రాంతం గ్రామాలనుండి అగ్ని ప్రమాదం వార్తలు విపరీతముగా వస్తున్నాయి.

ఫిబ్రవరి 26 తేదీన తూర్పుగోదావరి జిల్లా, మామిండూరు గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగి 22 ఇళ్లు తగలబడిపోయి 20 వేలు నష్టమైనది.

విశాఖపట్నంజిల్లా పులకలపల్లి గ్రామంలో 26 వ తేదీన 400 పాకలు తగులబడి పోయాయి. 50 వే రూపాయల నష్టం సంభవించింది. ఒక ముసలివాడు చనిపోయాడు.

అనంతపురంజిల్లా పుత్తువారి పల్లి గ్రామంలో ఫిబ్రవరి 27 వ తేదీన సంభవించిన ప్రమాదముతో 15 వేల రూపాయల ఆస్తినష్టమైంది,

ఫిబ్రవరి 27 తేదీ సాయంత్రం విశాఖపట్నంజిల్లా లైరాపురిగ్రామంలో 120 ఇళ్లు తగలబడిపోయాయి. ఒక పిల్లవాడు కాలి చనిపోయాడు.

## ఉపమాక

యలమంచిలి తాలూకా కొత్తపూడి అగ్రహారం శివారు "మామిడివానిపాలెం" గ్రామంలో ఫిబ్రవరి28వ మధ్యాహ్నం రూ॥ 22 యిందు అగ్నిప్రమాదానికి గురియైనవి. ప్రాణనష్టం ఏమియు లేదు. శివారుల పూరిగుడిసెలు తగులబడుటనే కట్టుబట్టలు తప్ప మరేమియు మిగలలేదు. ఉపమాక గ్రామ యువకులు వెంటనే చందాలు వసూలు చేసి 12 కుందుల బియ్యము వార్చి బాధితులకు అన్నదానము చేశారు.

## వ్యాపారపాలె పరశురామ ప్రీతి

మైగుకూరు ఫిబ్రవరి 29: మైగుకూరునకు రెండు మైళ్లలోగల వ్యాపారపాళెగ్రామం 27 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు అగ్ని ప్రమాదానికి గురియై సంపూర్ణంగా అగ్నిదేవునికి ఆహుతి అయింది. 63 యిండ్లు 4 పశువులు 50 పుట్ల ధాన్యం, 20 వేల రూపాయల కరెన్సీ నోట్లు పరికరాలు మొదలగునవి దాదాపు 1½ లక్షల రూపాయలు నష్టం సంభవించింది. ప్రొద్దుటూరు నుండి అగ్నిమాపక దళాలుంచ్చి ఆర్పడానికి సహాయపడ్డాయి. ఆకస్మాత్తుగా కష్టనష్టములకు గురియైన బాధితులకు వెంటనే సహాయపడవలసిందిగా గ్రామ పంచాయితీ అధ్యక్షులు శ్రీ బి. పి. పెద్దిరెడ్డి విజ్ఞప్తిచేస్తున్నారు.

## బొగ్గులపలెలో హరిజనవాడ దగ్ధం

నాగిరెడ్డిపలె, ఫిబ్రవరి 25: ఇటీవల బొగ్గులపల్లిలో హరిజనవాడ దగ్ధమైంది. 12 గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. 500 మంది నిరాశ్రయులైనారు. గ్రామస్థులు, నాగిరెడ్డిపల్లి, కూడా వాండ్లపల్లి, గ్రామాలవారు భోజన సౌకర్యాలు కల్పించారు. వారికి పునరావాస సౌకర్యాలు కలుగజేయాలని శ్రీ లక్కా సంగిరెడ్డి విజ్ఞప్తిచేస్తున్నారు.

## అరకటివేములమాలవాడ పరశురామ ప్రీతి 12 వేల రూపాయల ఆస్తి నష్టము

ప్రొద్దుటూరు తాలూకా అరకటివేముల గ్రామంలో మాలవాడలో 41 గుడిసెలు, అందులోని మేకలు. కోళ్లు, పడ్డకూడలు, పంగులు, ధాన్యము, గుడ్డలతో సహా సుమారు 12 వేల రూపాయల ఆస్తి నష్టమయినది. వార్త అందిన తక్షణం సమీప ఫిర్కా రెవిన్యూ యిన్స్పెక్టరు శ్రీ ఎస్. రాజన్న గ్రామమునకు వెళ్లి కొలిచి యిందులకు తగిన బాధితులకు రు 80-0-0 చొప్పున నష్టపరిహారము యిచ్చునటకు కడపజిల్లా కలెక్టరుకు సిఫారసు చేసినారు.

# చెంచుపన్ను బెడదనుండి శ్రీశైల యాత్రికులకు విముక్తి

## జిల్లా అధికారకు ముఖ్యమంత్రి ఉత్తర్వు

హైదరాబాదు, మార్చి 2: శివరాత్రికి శ్రీశైలమువెళ్లే యాత్రికులనుంచి చెంచుపన్ను వసూలు చేయవలసిన అవసరం లేదని యాత్రికులు అభిప్రాయపడినట్లు తెలియవచ్చినదనీ, ఈ పన్ను వసూలు నిలుపుదల చేసే విషయమును ఆలోచించవలసిందిగా కర్నూలు జిల్లా కలెక్టరుకు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఆదేశించారు. ఇంతవరకు ఎటువంటి ఈ పన్నువల్ల ఎంత వసూలు అవుతున్నదీ, ఆ మొత్తము చెందులకు ఏ ఏ కార్యాలకు వినియోగము అవుతున్నదీ నివేదికను పంపవలసిందిగాకూడ ముఖ్యమంత్రి జిల్లా అధికారులకు వుత్తర్వులు ఇచ్చారు.

అడవులశాఖామంత్రి శ్రీ మల్లి పూడి పరిధరావు నిన్న అడవులశాఖ అధికారులతో చెంచు పన్ను వసూలు చేస్తున్న ఏర్పాట్లుగూర్చి, అది యాత్రికులకు బాధగా పరిణమించినందున దాన్ని నివారించే మార్గాలు గురించి అడవులశాఖ అధికారులతో సమాలోచనలు చేశారు. పూర్వము శివరాత్రికి శ్రీశైలము వెళ్లే యాత్రికులను క్రూరమృగాలబారి, దొంగల బాధనుండి రక్షించడానికి ఈ చెంచులు వెంటవుండి తోడ్పడేవారనీ అప్పటినుంచి కొంత చెంచులకు ముట్టచెప్పడానికి ఈపన్ను పాంప్రదాయముగా వసూలు చేయబడుతోందనీ మంత్రికి నివేదించబడినది. ఇప్పుడు చాలామంది యాత్రికులు బస్సులపైనే వెడుతున్నందున ఈపన్ను వసూలుచేయడము సమంజసముగా తోచడము లేదనీ యాత్రికులకు రక్షణ కల్పించవలసిన బాధ్యతి రక్షకభటశాఖ కర్తవ్యమేనని అడవులశాఖ మంత్రి అధికారులకు తమ అభిప్రాయముగా తెలియజేశారని తెలస్తోంది. పడిపోవళ్లే యాత్రికులకు చెంచులు, ఫారెస్టుగార్డులు తోడ్పడేపక్షములో చెంచులకు యాత్రికులనుంచి పన్ను వసూలు చేయడముద్వారా గాక చెంచుపనులు, సరాయధీరణ వ్యవహారాలు కూడా దర్శకు వచ్చి వుండవచ్చునని పరిశీలకులు చెబుతున్నారు.

శ్రీ కృష్ణదేవ కాబూల్‌కు, శ్రీ నెహ్రూ న్యూఢిల్లీకి వెడుతున్నందున, వారికి వీడ్కోలు చెప్పడానికి నేటి ఉదయం డిండి విమానాశ్రయానికి వచ్చిన బర్మా నాయకుడు శ్రీ ఊనూ విలేఖరులతో మాట్లాడుతూ "మేము ముగ్గురం సంభాషించుకున్నాము." అన్నారు. "అయితే మా సంభాషణలో రాజకీయాల సంగతి రాలేదు" అని కూడా చెప్పారు. అగ్రరాజ్యాల నాయకుల పర్యటనలు జక్కువదం కొనలదనే ఆశాభావాన్ని కూడ ప్రకటించారు.

## మాస్కోకు రమ్మని నెహ్రూకు ఆహ్వానం

రష్యా ప్రధాని శ్రీ కృష్ణదేవ్, దాదాపు 20 గంటలసేపు కలకత్తానగరంలోవుండి, నేటి ఉదయం ఇక్కడనుంచి విమానంలో బయలుదేరి కాబూల్ వెళ్ళారు. విమానాశ్రయందగ్గర ప్రధాని శ్రీ నెహ్రూ, బెంగాల్ గవర్నరుకు పుష్పగుచ్ఛాలు అందజేసి వీడ్కోలు పలికారు. అక్కడ వారు మాట్లాడుతూ "మీ పర్యటనలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా సౌకర్యాలు చేయవచ్చునని ఈ పన్ను నిలుపుదల చేసి కొందులకు ఇతరవిధాల సౌకర్యాలు చేసే మార్గము ఆలోచించవలసిందనీ మంత్రి అధికారులకు తెలియజేశారు.

## 'లా' విద్యార్థుల అక్రమ నిర్బంధం

### ఐదుగురు పోలీసుల సస్పెన్షన్

మద్రాసు, మార్చి 1: లా కళాశాల విద్యార్థులు దాదాపు వెయ్యిమంది ఇవాళ ఉదయం లా కళాశాల దగ్గిరనుంచి పోలీసు కమిషనరు కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్ళి ఫిబ్రవరి 28 న ఇద్దరు విద్యార్థులకు పోలీసులకు జరిగిన సంఘర్షణగూర్చి ఫిర్యాదు చేశారు. ఈ సంఘర్షణలో ఇద్దరు విద్యార్థులకు దెబ్బలు తగిలాయి.

జరిగిన దేమంటే ఆరోజు రాత్రి 11 గంటలకు ఇద్దరు విద్యార్థులు మరో ఇద్దరి స్నేహితులతో పరుశురాంలో గంగాగౌరీశ్వరి కోయిల్ వీధికి టీ త్రాగడానికి వెళ్లారు. అప్పుడు కీల్పాకు పోలీసు స్టేషనుకు చెందిన ఒక పోలీసు ఆదారి సైకిలుమీద వెడుతున్నాడు. విద్యార్థులకు పోలీసుకు వాగ్వివాదం జరిగింది. దారికి అడ్డం తగిలాడని పోలీసు దీపంలేకుండా సైకిలుమీద వెడుతున్నాడని విద్యార్థులు ఒకరి నొకరు ఆక్షేపించుకున్నారు. ఇంతలో పేరి సేవన్ తాలూకు 4 గురు పోలీసులు వచ్చి విద్యార్థులను పోలీసు స్టేషనుకు తీసికొని వెళ్ళారు.

అక్కడ విద్యార్థులను కొట్టినట్లు, పరిమిలా చిత్రీకరించి తమ జనరల్ అస్పత్రికి తీసికొనివెళ్ళినట్లు తెలుస్తోంది.

విద్యార్థి ప్రతినిధులు కమిషనర్ శ్రీ మహాదేవన్‌ను కలుసుకొని జరిగిన విషయం అంతా తెలియజేశారు. ఆ తరువాత మిషనర్ ఈ సంఘటనగూర్చి తనకు తెలిసినదనీ వెంటనే కర్తరిని పస్పెండు చేసినట్లు విద్యార్థులతో చెప్పారు. ఈ విషయంలో తగు చర్య తీసుకుంటామని అన్నారు.

ఈ విషయంగూర్చి డిపార్టుమెంటల్ విచారణ జరుగుతుందని కమిషనర్ ప్రతినిధులతో అన్నారు.

## కార్మికులకు శిక్షణ తరగతులు

హైదరాబాదు, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ట్రేడు యూనియన్ కార్యకర్తలకు మార్చి 20 నుంచి 27 తేదీ వరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తారు.

## డిప్యూటీ స్పీకరు

హైదరాబాదు, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి పదవికి ఎన్నిక మార్చి 15 వ తేదీ సాయంత్రం 4 గంటలకు జరుగుతుంది.

శ్రీమతి సదాలక్ష్మిని ఈ పదవికి కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించారు.

## మొరాకోలో ప్రచండ భూకంపం

(1 వ పేజీ తరువాయి)

న్యుదీ, యువరాజు మూలేహసన్ రాబట్ నుంచి ప్రమాదం జరిగిన స్థలానికి బయలుదేరి వెళ్లారు.

నీటిగొట్టాలన్నీ చిందరవందరై పోవటంవల్ల, లారీద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. విద్యుత్తు సరఫరా తగిలిపోయింది. కొవరీ దీపులవద్ద సైనిక విద్యాలయాలు జరుపుతున్న ప్రాంతి నాకోపటాలం ఒక దానివి పూటా పూటగా అగాదీర్ కువచ్చి సహాయం చ్యాలకు పూనుకోవలసిందిగా ప్రాంతి అధికారులు ఆదేశించారు. ఈ పటాలంలో 16 నౌకలు ఉన్నాయి. ఆ పటాటీ అనే విమానవాహక నౌకకూడ ఇందులో ఉంది.

## నూరుమైళ్ల దూరంలోగూడా బలంగా విసుర్లు

ఉత్తరంగా నూరు మైళ్ళ దూరంలో ఉన్న మొగదార్ పట్టణంలోగూడా ఈ భూకంపం తాలూకు విసుర్లు బలంగా కనిపించాయి.

ఒక చెంప భవనాలు కుప్పకూలుతూ మరొకవైపు క్షతిగాత్రులు ఆక్రందనం చేస్తూ ఉండగా తాము పారిపోయి వచ్చినట్లు మొగదార్‌కు చెరిన తొలి జట్టు నిర్వాసులు తెలియజేశారు. వారంతా రాత్రి ఉడుపుల్లో నే కొండలో పరుగెత్తుతూ వచ్చారు.

"అదంతా ఒక పీడకల. మా ఇలు ఒక్కసారిగా ఊగిపోయింది మేమంతా గిరగిరా వెనుకకు వచ్చినట్లు విధిలోకి వచ్చిపడ్డాము. ఇలు కూలుతూ కూలుతూ ఉంది. అంతే. ఇక కొండలో ఇక్కడికి వచ్చి వాలాము' అని ఒక ఫ్రెంచి యువతి తనఅనుభవాన్ని వర్ణించింది.

వీధులనిండా రాళ్ళు గుట్టలుగా గుట్టలుగా పడిఉన్నాయి. కూలిపోయిన భవనాలు తాలూకు తీగలు మెలిచుట కొనిపోయాయి. కొంతమంది కిటికీల్లోంచి దూకి పరుగు పెట్టారు. ఒక ముదుసలి గుడ్డలు తీసుకోకుండా ఖిఖిగా మండిపోతున్నది. ఆప్రక్కనుంచే మా కొడు వచ్చింది. అగాదీర్ లో ఒక భాగం భాగం ధ్వంసమయి పోయింది." అని ఆమె చెప్పింది.

అగాదీర్ సముద్రతీరం వెంబడివున్న హోటళ్ళు మరియు పత్రికా ధ్వంసమైపోయాయనీ. వాటిలోని గదులు చేసముక్కలుగా మారి పరుపరా కూలిపోయాయనీ ఫ్రాన్స్ నుంచి వచ్చిన ఒక వ్యక్తి చెప్పారు.

మొరాక్కో అంతటి దూరప్రాంతంలోని సీస్మోగ్రాఫ్ యంత్రాల్లో గూడా ఈ భూకంపం సమోదు అయిందని పోలియట్ వార్తాసంస్థ టాస్ విల్లడించింది.

ఈ భూకంపం మూలంగా 40 వేల మంది ఫ్రెంచి పౌరులు నిరాశ్రయులైనారని రాబట్ నగరాలవారు పేర్కొన్నారు.

ప్రమాదానికి లోనైనవారికి తక్షణ సహాయం అందించడానికి ప్రసిద్ధి స్వీడిష్ నావికాదళ నౌక అయిన ఆర్థర్ లండ్ క్విన్లోగూడా ఉన్నారు.

# భారత చైనా ప్రధానుల సమావేశం: కృశ్చేవ్ తో నెహ్రూ సమాలోచన

## ఆఫ్ఘనిస్తాన్‌కు సోవియెట్ ప్రధాని ప్రయాణం

కలకత్తా, మార్చి 2: నెహ్రూ-కృశ్చేవ్-ఊనూలు గతరాత్రి రాజభవన్‌లో సమాలోచనలు జరుపుకున్నారు. ముందుగా నెహ్రూ-కృశ్చేవ్‌లమధ్య దాదాపు 45 నిముషాలు చర్చలు జరిగాయి. ఈ సమాలోచనలలో ఉభయ ప్రధానులు గుజరాతీలు మంత్రి మండలి దగ్గరవున్నారు:

శ్రీ కృశ్చేవ్ కాబూల్‌కు, శ్రీ నెహ్రూ న్యూఢిల్లీకి, శ్రీ ఊనూ, రంగూన్‌కు వెడచ్చినదనీ బయలుదేరి వెళ్ళారు.

నెహ్రూ కృశ్చేవ్‌ల మధ్య ముంగా జరిగిన సమాలోచనలలో, చైనా-భారత సరిహద్దు వివాదం, అంగులోన ఏప్రిల్ లో న్యూఢిల్లీకి చైనా ప్రధాని రాక, ప్రధాన దిర్పనీయాంశాలైనవి వుంటుంనని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నవి.

బర్మా-చైనా సరిహద్దు సమస్యలు, చైనా జపాన్ వృద్ధ్యా చైనా-ఇండోనేషియా సంబంధాలు వగైరాలపై వీరి మధ్య చర్చలు జరిగి వుండవచ్చునని భావిస్తున్నారు.

మే నెలలో పారిస్‌లో జరగనున్న అగ్రరాజ్యాల నాయకుల సమావేశపు సమస్యలు, నిరాయుధీకరణ వ్యవహారాలు కూడా దర్శకు వచ్చి వుండవచ్చునని పరిశీలకులు చెబుతున్నారు.

శ్రీ కృశ్చేవ్ కాబూల్‌కు, శ్రీ నెహ్రూ న్యూఢిల్లీకి వెడుతున్నందున, వారికి వీడ్కోలు చెప్పడానికి నేటి ఉదయం డిండి విమానాశ్రయానికి వచ్చిన బర్మా నాయకుడు శ్రీ ఊనూ విలేఖరులతో మాట్లాడుతూ "మేము ముగ్గురం సంభాషించుకున్నాము." అన్నారు. "అయితే మా సంభాషణలో రాజకీయాల సంగతి రాలేదు" అని కూడా చెప్పారు. అగ్రరాజ్యాల నాయకుల సమావేశం జక్కువదం కొనలదనే ఆశాభావాన్ని కూడ ప్రకటించారు.

మూరి పద్మజానాయుడు, ముఖ్యమంత్రి డాక్టర్. బి. సి. రాయ్, బర్మానాయకుడు ఊనూప్రభృతులు కిడ్కోలు చెప్పారు ఉదయం తొమ్మిదిగంటలకు రష్యాప్రధాని విమానం ఇక్కడనుంచి బయలుదేరి వెళ్ళింది.

విమానం ఎక్కడానికి ముందు శ్రీ కృశ్చేవ్ పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"భారతదేశానికి రానవుంటేవారెంతసంతోషమో చేసతగా చెప్పలేను కోలేదు. తిరిగి రావాలనే అభిలాష వారు కలవన్న అర్థం కూడా దీనిలో వుంది. మీలో మిగిలినవారు ఈర్ష్యపడబోకండి. మీ ప్రధానిని నెహ్రూకు ప్రత్యేకంగా నా కృతజ్ఞతాభివందనాలు తెలియజేయండలుస్తున్నాను. ప్రపంచ శాంతి సాధన సమస్యలో కేవలంతా ఒక్కటిగానే వ్యవహరించగలరని నేను నమ్మకం నాకు వుంది. ఇకముందుకూడా ఇలాగే వుంటుందని భావిస్తున్నాను."

"శ్రీ నెహ్రూ. శ్రీ ఊనూలు త్వరలో నే మాస్కోను సందర్శించగలరని భావిస్తున్నాను."

శ్రీ కృశ్చేవ్ విమానం బయలుదేరి వెళ్ళివ కొంతసేపటికి మరొక విమానంలో ప్రధాని శ్రీ నెహ్రూ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. విమానం ఎక్కడానికి ముందు విలేకరులతో మాట్లాడుతూ, మాస్కోకు రమ్మని ఆహ్వానం వుందనీ ఇంకా కార్యక్రమం నిశ్చయించలేదని అంటూ "అవకాశం లభించినప్పుడు వెడతాను" అన్నారు. మాస్కోకు రమ్మని ఆహ్వానం లో కొత్తదనమీ లేదనీ, చాలాకాలంనుంచి ఈ ఆహ్వానం వుందనీ, అవకాశం వచ్చినప్పుడు వినియోగించుకొనగలననికూడా చెప్పారు.

బర్మా నాయకుడు శ్రీ ఊనూ నేటి పాలుకొలంబ పతీకుతులతో కలిసి రైలుమీద పూర్వాన్ వెళ్ళారు. బోగీయే, సారనాథ్ పేరిగా బౌద్ధయాత్రాస్థలాలను ఆయన సందర్శిస్తారు.

## ఆరోగ్యం

ఆరోగ్యం తగ్గించే కిరీరతోగాలేగాదు, మనోరోగాలు కూడా. అందుకే అధి వ్యాధులు రెంటికీ మనవాళ్ళు ఇతిహాసాల్లో. ఇష్టానుసారమైన ఆహారం. విశ్రాంతి, సౌఖ్యం ఎలా ఆయుస్సును పెంచుతాయో అలాగే దీర్ఘకాలం విచారం లేకపోవడం, హాయి, ఆనందం ఆయుర్వృద్ధికారకములవుతాయి.

ఈ కొరణాలవల్ల, మనిషి సంపదంతా శరీరానికి బాధకల్గించడంమాత్రం తోడ్పడకపోగా, మనసును కలతపెట్టడంద్వారానూ కొరచ్చును.

ఈ దృష్టితో నే 'ఫామిలీ డాక్టర్'లో ప్రాన్సు డాక్టరు కెన్నెత్ సి. హచ్చిన్ అన్నాడు: "నేటి గృహిణి నోటితోనూ, అడ్డమైన పనులు చేయుచూ పొరు పెట్టడంతోనూ తన భర్తను చంపివేసే ప్రమాదమున్నది!—అవును మరి!

అసలే కలకట పడుతున్న రోజులివి. మానసికమైన హాయి అనేక విధాల కర్చూరంలా హరించిపోతున్న కాలమిది. ఇలాంటి సమయంలో ముఖ్యంగా రోజల్లా పనిచేసి అలసిసొలసి అంబలి యింటికి వచ్చి భర్తను ఎటుపోటు మాటలతో, ఇనలేవు అనలేవు అన్న అంగలార్పుతో, పాఠింపులతో మనసును కలుక్కుమనేట్లు చేయడం వానికి పరోక్షంగా ఆయుఃక్షీణకరంగా పరిణమిస్తుంది.

అదికాక కేవలం బల్లమీద కూచుని పొద్దస్తమానం పనిచేసే మధ్యతరగతులో నలభైయేళ్లదాటాక గుండెజబ్బులు పటుకుచే వీలున్నదని ఆడ్డాక్టరు వివరించాడు. శరీర శ్రమ చేయని ఈ జాతిలో ఆ జబ్బుఎక్కువే, ఆపాయసులో అలసిపోవడం వారికి ఆపనీ, ఈపనీ పురుమాయించిగాని. నీపని నీవే చేసుకొమ్మని అడమాయించిగానీ భార్య వానికతికి వానిని పదిలిపిస్తే కూడ వాని ఆయుస్సు మరింతత్వరగా క్షీణిస్తుందంటాడాయన.

అందుకే కాసుకనికి పోయి చేతూర్చి, కాసుకదలకుండా వచ్చిన వానికి కాలసినవి చెతూర్చి పెట్టడం ఉపయోగకరం అంటే కాదనలేము.

పూర్వం మన సత్వజ్ఞ శాస్త్రజ్ఞులు కొన్నా, అనుభవసిద్ధ జ్ఞానంతో ఇలాంటికి వేధవుంది. నలుగురు వసారుల్లాంటి యువకులు, రాజవీసుకు పొతుంటే లోకపట్టి ఆపేవారు. అదిగీ పెట్టడం తప్పితే అవసరమందు కు వేయలేక పోయేది. మంత్రి యుకి పన్ని వార్నకు అన్నం పండపెట్టే పేదరాశిపెద్దమ్మ చెలో ఊదడం. అవిడ రోజూ వారికి అన్నంపెడుతూ అది లేదనీ, ఇది లేదనీ. ఇక బ్రతికడం కష్టమనీ, తిండికి గడవదనీ ఇలా పవాలుతూ చెప్పూ వారు గంపెడు దీవులతో కలతపడిపోయేలా పవరడం మొదలు పెట్టేదిట! నెలసర్వాత పట్టపుపెట్టుగువ నే ఒకడుకొగు వలసుగూ తోకపట కొని చేలడివా అలాగ్గా అది లాక్కొని పోయింది.

* * *

పనుగోగాల్లో పాతికభాగం నవసుకు చెందినవే. రాను రాను మనుషుకూ శరీరానికీ ఉన్న అడ్డుగోడలు ఈ విషయంలో చిదిరిపోతున్నవి. మనసు బాగులేక తలనొప్పి గావచ్చు, తలనొప్పితో మనసు చెడనూవచ్చు, కడుపు సంబంధించిన రోగాలు చాలవరకు మనోమూలకాలని కూడ శాస్త్రజ్ఞులంటారు, ఉబ్బసంలాంటివి కూడా అంతేనట.

మొన్న 'ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ' వార్షిక సమావేశంలో అధ్యక్షుడు పి. యన్. భర్గవన్ కొన్ని లెక్కలిచ్చ

# "బ్రహ్మాండమైన సైనికశక్తివున్నా, బలప్రయోగం రష్యా కోరడంలేదు"

## కలకత్తాసభలో కృశ్చేవ్ ప్రకటన

### పూర్తి నిరాయుధీకరణకు సుముఖం: భారత్ శాంతికృషికి జోహారు

కలకత్తా, మార్చి 1; సోవియట్ ప్రధాని శ్రీ నికితా కృశ్చేవ్ నేడిచ్చట జరిగిన పౌరసన్మాన సభలో ప్రసంగిస్తూ, సైనికబలం దృష్ట్యా చూస్తే ప్రపంచం మొత్తం మీద రష్యాకు బ్రహ్మాండమైన బలం కలదన్నాడు. అయినప్పటికి రాజకీయ రంగంలోకాని, దౌత్యనీతిలోగాని ఆయుధబలప్రయోగాన్ని తన దేశం వాంఛించడంలేదని వివరించారు. "సర్వత్రా, సమగ్రంగా నిరాయుధీకరణ జరగాలని ముందుగా సోవియట్ రష్యా మాత్రమే సూచించిందనికూడా ప్రకటించారు.

ఈడెన్‌గార్డెన్‌లో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో కలకత్తా కార్పొరేషన్‌వారు శ్రీ కృశ్చేవ్‌కు పౌరసన్మానం చేశారు. ప్రధాని శ్రీ నెహ్రూ, గవర్నరు కుమారి పద్మజా నాయుడు, ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్, మేయరు శ్రీ బి. కె. బెనర్జీ ప్రభృతులు ఈ సభలో పాల్గొన్నారు.

శ్రీ కృశ్చేవ్ తన ప్రసంగంలో తాను బర్మా, ఇండోనీసియాలలో జరిపినపర్యటనమరుగించి ప్రస్తావిస్తూ ఈరెండు దేశాల వాయువులతోను తాను నిర్మోహమాటంగాను, స్నేహపూర్వకంగాను మాలోదనలు జరిపివున్నట్లుగా తెలియజేశారు. ఇండోనీసియాలో వుండగా అస్వస్థతకు డాక్టర్. సుకర్నోతోను, తదితర ప్రముఖ రాజకీయ నాయకులతోను అంతర్జాతీయ సమస్యలు, ఇండోనీసియా-రష్యా సంబంధాలనుగురించి చర్చలు కొనసాగించామన్నారు. బర్మాలోకూడా అస్వస్థుడు శ్రీ యూబిసిమంగ్‌తోను, ప్రధాని శ్రీ నీవిన్‌తోను తదితర రాజకీయ నాయకులతోను చర్చలు కొనసాగించామని వివరిస్తూ ఇలా అన్నారు:

"శాంతిని, స్నేహాన్ని కోరుతూ భారతదేశాన్ని, బర్మాను, ఇండోనీసియాను మేము సందర్శించిన ఫలితంగా సోవియట్ ప్రజలలోనే ఈదేశాల ప్రజలు కూడా వ్యవస్థాపూర్వకంగా శాంతిని కోరుతున్నారని, స్నేహభావాలను, భవిష్యకాల సంబంధాలను నెలకొల్పుకొనదలస్తున్నారని మాకు స్పష్టమైనది. ఇప్పుడు భారతదేశం, బర్మా, ఇండోనీసియా, సోవియట్ యూనియన్‌ల మధ్య స్నేహసంబంధాలు మరింత బలపడినవి. కనుక ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు మరింతగా పెనవేసుకొని పెంపొందడంతో పరిశుద్ధ అనుబంధాలు మరింతగా పెంగగలవని ఆశిస్తున్నాము.

"నిరాయుధీకరణ సమస్యపై వున్న ప్రతిష్టంభనను ఎలా ఒకవిధంగా తొలగించాలని, నిరాయుధీకరణ అనేది అదరిణలో వాస్తవంగా చూపి, మానవజాతి యుద్ధభీతి లేకుండాను, ఆయుధాలు లేకుండాను జీవించేటట్టుగా చేయాలని సోవియట్ ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నదని మీకందరికీ తెలుసు. అణ్వస్త్రాలు, హైడ్రోజన్ బాంబులవంటి దారుణమైన మారణాయుధాలు తయారైనందున, నిరాయుధీకరణ అనేది ప్రధానమైన అంతర్జాతీయ సమస్యగావుంది. ఇందుకు XII సెప్టెంబరులో మేము కొన్ని ప్రతిపాదనలు చేశాము. వానిని సమితిలోని భారతప్రతినిధి బలపరచనందుకు మా కెంతో సంతోషం కలిగించింది.

"అన్ని దేశాలు ఆయుధవిసర్జన చేయాలని మేము కోరుతున్నాము. ఈ నాడు మనం తరమైన ఉత్పాదక శక్తులన్నీ ఆయుధాలలో కేంద్రీకరించబడి నిరుపయోగంగా వున్నాయి. నిరాయుధీకరణ సంభవమైనప్పుడు, ఈ ఆర్థిక శక్తులను విముక్తికలిగి ఆర్థిక సహాయం అవసరమైన దేశాలకు పెద్దగా సహాయంచేసే వీలు కలుగుతుంది. అప్పుడు ప్రపంచం మొత్తంమీద అభివృద్ధి త్వరితమౌతుంది. ఇరవయ్యో శతాబ్దంలో పాధించిన పాంకేతిక, శాస్త్రీయ విజ్ఞానంయావత్తు మానవుల భౌతిక, ఆధ్యాత్మిక అభివృద్ధికి పూర్తిగా సహాయపడుతుంది. కనుక నిరాయుధీకరణ అనేది ఏతి ప్రధాన సమస్యగా వుంది. ఇది కేవలం ఆయా దేశాల ప్రభుత్వాల కృషివల్ల కాక ప్రపంచ ప్రజలపట్టుదల సంకల్పంవల్లనే కేవలం సమస్యాంగా కనిపిస్తున్నది. భారతదేశం, బర్మా, ఇండోనీసియాలలో పర్యటిస్తూ, శ్రీ నెహ్రూ ప్రభృతులతో చర్చలు జరుపుతూవచ్చిన ఫలితంగా ఈవిషయం మరింతగా స్పష్టమై, ఈ విషయంలో సామ్యభావసైక్యత ఏర్పడింది. భారతదేశం, సోవియట్ యూనియన్ అనుసరించిన వైదేశిక నీతులను భారతదేశం ప్రతిపాదించిన సంధానాంశాలను ఈ భావాలు ప్రముఖస్థానంగా బలపడినవి. ప్రపంచశాంతి సాధనలో అంతర్జాతీయంగా నిరాయుధీకరణకు భారతదేశం చేస్తున్నకృషి ప్రపంచ ప్రజల మన్ననను పొందింది. హిందీ-చీనీ భాయ్ భాయ్ అనే నినాదంలో రష్యా భారతప్రజలకు అర్థచూపుతున్నట్లు కనుకూడా ఇది.

### భారత పారిశ్రామికాభివృద్ధి

భారతదేశం పారిశ్రామికాభివృద్ధిని ప్రశంసిస్తూ శ్రీ కృశ్చేవ్ కింది విధంగా చెప్పారు.

ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలు, యంత్రాలతో భారీగా వ్యవసాయం చేయించడానికి ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పాలని భారత ప్రభుత్వానికి మేము ప్రతిపాదనలు చేస్తున్నాము. దేశాల మధ్య వున్న పరస్పర సంబంధాలు నెలకొనడానికి ఆయా దేశాలలో అభివృద్ధిమైన పారిశ్రామిక, రాజకీయ వ్యవస్థలు వుండడమే అడ్డురాకూడదు. ఈ నాడు ఏ దేశమూ ఏకాకిగా వుండలేదు. విదేశీయ సాంఘిక వ్యవస్థ ఉత్తమమైనదనేది చివరకు చరిత్ర నిర్ణయించగలదు."

భారత-సోవియట్ సంబంధాలు నానాటికి మెరుగుపడుతున్నవని శ్రీ కృశ్చేవ్ ప్రకటించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

### అంతర్జాతీయంగా మెరుగు పరిస్థితులు - పరిణామాలు

పశ్చిమ బెంగాల్ పారిశ్రామిక-భారత సాంస్కృతిక సంఘంవారు రాజభవనంలో చేసిన సన్మాన సభలో రష్యా ప్రధాని శ్రీ కృశ్చేవ్ మాట్లాడుతూ రెండు మూడు సంవత్సరాల కిందటి కంటె ఈ నాడు అంతర్జాతీయ పరిస్థితులు మెరుగుపడినవనే భావాన్ని ప్రకటించారు. ప్రపంచ శాంతి సాధనకు అనుకూల పరిణామాలు కూడా ఈ నాడు కలవంటూ ఇలా అన్నారు:

"ప్రపంచంలో సైనిక సామర్థ్యం, ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి అనేది ఆయా దేశాల అంతరంగిక పరిస్థితిగా వుంది. అయితే వన్నీ హితమైన సంబంధాలు లేని కాలు కూడా ఆర్థికవృద్ధి చెందడానికి మేమిస్తున్నదు సహాయపడగలుగుతున్నాము. దేశాల మధ్య వున్న హితసంబంధాలు నెలకొనడానికి ఆయా దేశాలలో అభివృద్ధిమైన సాంఘిక, రాజకీయ వ్యవస్థలు వుండడమనేది అడ్డురాకూడదు. ఈ నాడు ఏ దేశమూ ఏకాకిగా వుండలేదు. విదేశీయ సాంఘిక వ్యవస్థ ఉత్తమమైనదనేది చివరకు చరిత్ర నిర్ణయించగలదు."

భారత-సోవియట్ సంబంధాలు నానాటికి మెరుగుపడుతున్నవని శ్రీ కృశ్చేవ్ ప్రకటించగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ప్రధాని శ్రీ నెహ్రూ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి డాక్టర్ సునీతి కుమార చటర్జీ అధ్యక్షత వహించారు.

## భద్రాద్రి ఆలయం ఉద్ధరణకు విరాళాలు

### ఆదాయంపన్ను మినహాయింపు

హైదరాబాదు, మార్చి 1: భద్రాద్రి సీతారాముల ఆలయం ఉద్ధరణకు ఇచ్చే విరాళాలను ఆదాయంపన్నుండి మినహాయించినట్లు ధర్మాదాయాల మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఒక ప్రకటన చేశారు. విరివిగా విరాళాలు ఇచ్చి తోడ్పడవలసిందిగా భక్తులకు మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ప్రపంచవ్యవసాయ ప్రదర్శనసమాప్తి

### 81 రోజులలో 30 లక్షల మంది దర్శనం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: ఇక్కడ 81 రోజులపాటు జరిగిన ప్రపంచవ్యవసాయ ప్రదర్శనం నేటితో సమాప్తి అయింది. ఈ 81 రోజులలోనూ, దేశం నలుమూలలనుంచివచ్చి 30 లక్షలమంది ప్రజలు ప్రదర్శనాన్ని చూచారు. దీన్ని సందర్శించినవారిలో అమెరికా అధ్యక్షుడు జనరల్ ఐసెన్‌హోవర్, సోవియట్ ప్రధాని శ్రీ కృశ్చేవ్, యుగోస్లావ ప్రముఖులాయకులు ఉన్నారు.

ఈ సాయంత్రం ప్రదర్శన సమాప్తి ఉత్సవానికి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ అధ్యక్షతవహిస్తూ, ప్రదర్శనంలో పలువురాష్ట్రాలవారు ఏర్పాటుచేసిన శాలలు దేశం వ్యవసాయాంశంలో సాధించిన అభివృద్ధికి ప్రతిబింబాలుగా ఉన్నాయని అన్నారు.

దేశంలో కొన్ని ప్రాంతాలు ఆహార సమస్యా పరిష్కారకృషిలో చాలా ముందంజ వేశాయని, అటువంటి ప్రాంతాలను క్రమంగా విస్తరింపచేయడం అవసరమని శ్రీ నెహ్రూ అన్నారు.

దేశం నలుమూలలనుంచి అనేకమంది రైతులువచ్చి ఈ ప్రదర్శన చూడటం వారు చాలా సంతోషం కలిగించింది వారిలో చాలామంది-సుమారు 25, 30 వేలమంది-వన్ను చూడటానికి మా ఇంటికికూడా వచ్చారు. వారితో నేను మాట్లాడినదాన్నిబట్టి ఈ ప్రదర్శనవల్ల వారికి చాలా లాభం కలిగినట్లు తెలుస్తున్నాను" అన్నారు.

ప్రదర్శనలో ఈ తమస్థావం అంగుకున్న వారికి ఉపరాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ బహుమతులు పంచారు.

12 జిల్లాలకు ట్రోఫీలు లభించాయి. అవి: ఆఫ్గనిస్థాన్, బర్మా, సిలోన్, చైనా, జర్మనీ, ఇరాన్, ఇరాక్, నుంగోలియా, పోలండ్, అమెరికా రష్యా, యిత్ బాం అంతర్జాతీయ వ్యవసాయదారి సమాఖ్యకు సమితి ఆహార వ్యవసాయ సంస్థకు కూడా ట్రోఫీలు లభించాయి.

మనదేశంలో, అణుశక్తి కమిషన్‌కు మొదటి బహుమతి, కూర్గ్ టెంగ్ ఇన్ స్పెక్షన్ డైరక్టొరేట్‌కు ద్వితీయ బహుమతి ఇచ్చారు. ప్రభుత్వ వ్యాపార సంస్థకు, మొక్కల రక్షణ శాలకు, పశుసంపద సంఘానికి, భూదాన గ్రామ పరిశ్రమల కమిషన్‌కు కూడా బహుమతులు లభించాయి.

## కేంద్రబడ్జెటు అంచనాల సంగ్రహ రూపం

| | బడ్జెటు అంచనా 1959-60 రు. లక్షల్లో | సవరణ అంచనా 1959-60 రు. లక్షల్లో | బడ్జెటు అంచనా 1960-61 రు. లక్షల్లో |
|---|---|---|---|
| **ఆదాయం:** | | | |
| కస్టమ్సు | 132,77 | 160,00 | 160,00 |
| కేంద్ర ఎక్సయిజు సుంకాలు | 824,82 | 850 82 | 858,91 |
| కార్పొరేషన్ పన్ను | 58,75 | 78,00 | 135.00 |
| కార్పొరేషన్‌పన్ను కింకి రాని ఆదాయంపై పన్నులు | 87,68 | 72,68 | 52,94 |
| మరణసుంకము | 14 | 9 | 10 |
| సంపదపన్ను | 13,00 | 12.00 | 7.00 |
| రైల్వేఛార్జీపై పన్ను | 11 | (—) 51 | 11 |
| ఖర్చుపన్ను | 1.00 | 80 | 90 |
| దిగుమతిపన్ను | 1 20 | 80 | 80 |
| నలమందు | 3,92 | 4 26 | 5 69 |
| వడ్డీ | 10,75 | 8,27 | 15,71 |
| సివిల్ పరిపాలన | 35,80 | 47 54 | 53,19 |
| కరెన్సీ అండ్ మింట్ | 55 60 | 55,87 | 57,02 |
| సివిల్ వర్క్సు | 3,00 | 3.13 | 3.04 |
| ఇతర ఆదాయం | 41,93 | 37 00 | 39,73 |
| తంతి, తపాలాద్వారా నికర వరుమానం | 4,20 | 4,16 | 47 |
| రైల్వేలు-నికరం వరుమానం | 5,98 | 5,76 | 5,64 |
| మొత్తం | 780 10 | 838,66 | 896.45+ |
| బడ్జెటు ప్రతిపాదన ఫలితంగా వచ్చే ఆదాయం | | | 28,58 |
| **ఖర్చులు:-** | | | |
| రక్షణ సంస్థల నిమిత్తం ప్రత్యక్షఖర్చులు | 101.65 | 103.54 | 107,33 |
| ఇరిగేషన్ | 16 | 14 | 17 |
| ఋణ తీర్మానంఖర్చు | 57,88 | 65 14 | 74.59 |
| సివిల్ పరిపాలన | 222 73 | 233 25 | 267,76 |
| కరెన్సీ. మింట్ | 9 88 | 9,86 | 10,27 |
| సివిల్ వర్క్సు | 19,35 | 18 94 | 20.32 |
| పింఛనులు | 9,68 | 00.00 | 10 11 |
| నిర్వాసుల నిమిత్తం చిల్లర ఖర్చు | 19.69 | 25.17 | 20 28 |
| ఇతర ఖర్చులు | 71,30 | 73 02 | 111,70 |
| రాష్ట్రాలకు గ్రాంటులు | 49 02 | 48,98 | 51,81 |
| అనకొని అపాధారణమైన ఖర్చులు | 35,26 | 23,20 | 33,75 |
| రక్షణ పీబ్బంది వ్యయం (నికరం) | 242,68 | 243 70 | 272 26 |
| మొత్తం | 889 18 | 854,05 | 960,35 |
| లోటు | (—) | (—) 58,08 | (—) 15,39 | (—) 60,87 |

## శాంతిసాధన కృషి

### కృశ్చేవ్ ప్రయత్నాలు ఫలించగలవని నెహ్రూ ఆశ

శ్రీ కృశ్చేవ్ ప్రసంగం పిమ్మట ప్రధాని శ్రీ నెహ్రూ మాట్లాడుతూ పారిస్‌లో జరుగనున్న అగ్రరాజ్య నాయకుల సభ జయప్రదంకాగలదనే ఆశాభావం ప్రకటించారు. "ఈ సభికుల్ల హితాత్మగా ప్రపంచ పరిస్థితి మార్పు చెందకపోవచ్చు. కాని ప్రపంచంలో పూర్తి నిరాయుధీకరణకు, ఆయుధోత్పత్తిని తగ్గించడానికి ఆపభితిప్పక సహాయపడగలదు" అన్నారు.

అణ్వస్త్రాలు వగైరా దారుణమైన మారణాయుధాల వినియోగానికి భారత ప్రజలు నిరంతరం వ్యతిరేకిస్తున్నారని, ప్రపంచశాంతిని కోరుతున్నారని, ఇకముందుకూడా వారు ఇంగుకోసమే కృషి చేయగలరని కూడా నెహ్రూ భారత ప్రజల తరఫున రష్యా ప్రధానికి హామీయిస్తూ ఇలా అన్నారు-

"అశోక చక్రవర్తి నాటినుంచి మహాత్మాగాంధీతరం వరకు భారత చరిత్రలో ప్రధానంగా కొనవచ్చేది భారతీయులకు శాంతిమీద, శాంతియుతమైన జీవితంమీద వున్న మమకారం, విశ్వాసం—మాత్రమే. ఆధునిక ప్రపంచంలోకూడా వారి భావన ఇదే. శాంతియుతమార్గాన్ని మరోకమార్గం లేదన్న నమ్మకంపు భారతీయులకు ఏనాడో కలిగింది."

ప్రపంచశాంతి సాధనకుగాను శ్రీ కృశ్చేవ్ ఆచరణ పూర్వకంగా చేసిన కృషిని శ్రీ నెహ్రూ ప్రశంసిస్తూ, ఇకముందుకూడా ఆయన ప్రయత్నాలు ఫలించగలవనే ఆశాభావం వ్యక్తంచేశారు.

భారత పారిశ్రామికాభివృద్ధిని గురించి ప్రస్తావిస్తూ ప్రతి దేశానికి కొన్ని సంప్రదాయాలు కలవని, ఇతరులను గుడ్డిగా అనుకరించక, తమ సాంప్రదాయాల ప్రకారం అభివృద్ధి చెందడం అవసరమన్న భావం భారతీయులకు కలదని శ్రీ నెహ్రూ వివరించారు. అయితే ఇందులో, రష్యా, అమెరికా, బ్రిటన్ వగైరా దేశాల అనుభవాలను తామాకళింపు చేసుకొని, అనువైనవి తమ వినియోగానికి కొనగలమని కూడా చెప్పారు. శ్రీ కృశ్చేవ్ స్వదేశానికి తిరిగివెళ్లి తిరువాణ్ణ సోవియట్ ప్రజానీకానికి భారతీయులకు చెందిన అనుభవాలను, వారిపట్ల ఇక్కడివున్న మిత్రభావాలను వివరించాలని ఆకాంక్షించారు.

# హిందూ దేవాదాయ సంస్థల వ్యవహారాలు

## శ్రీ సి. పి. అధ్యక్షతను కేంద్రంచే దర్యాప్తుసంఘ నియామకం

న్యూఢిల్లీ, మార్చి 1: దేశంలోని హిందూ ధర్మాదాయ, దేవాదాయసంస్థలకు సంబంధించిన కొన్ని వ్యవహారాలను "జాగ్రత్తగా దర్యాప్తు"చేసి అవసరమైన సిఫార్సులు చేయడానికిగాను శ్రీ సి. పి. రామస్వామి అయ్యర్ అధ్యక్షతను ఐదుగురు సభ్యులతో కూడిన దర్యాప్తుసంఘాన్ని భారత ప్రభుత్వం ఏర్పాటుచేసింది.

ఈ సంఘంలోని సభ్యులపేరు ఇవి: శ్రీ శంకర శరణ్ (అలహాబాదు హైకోర్టు రిటైర్డుజడ్జి) శ్రీ మహావీర ప్రసాద్ (అడ్వకేటు జనరల్-పాట్నా) స్వామి హరిహరానందతీర్థ (భారతీ సాధు సమాజ్ కార్యదర్శి) శ్రీ పి.పి. కామేశ్వరరావు (మద్రాసు దేవాదాయ ధర్మాదాయబోర్డు రిటైర్డుకమీషనర్) కార్యదర్శి-శ్రీ ఎస్. పి. సేన్ వర్మ (న్యాయశాఖ ఉద్యోగి.)

1952 నాటి దర్యాప్తు సంఘాల చట్టంలోని నిబంధనల ప్రకారంవున్న అధికారాలన్నీ ఈ దర్యాప్తు సంఘానికి వున్నాయి. 1960 మొదటివారం నుంచి ఈ సంఘం పనిప్రారంభిస్తుంది. 1960 సెప్టెంబరు నాటికి ప్రభుత్వానికి నివేదిక సమర్పించగలదని భావిస్తున్నారు.

ఈ దర్యాప్తు సంఘాన్ని నియమిస్తూ నేడు ప్రభుత్వం చేసిన ప్రకటనలో ఇలావుంది.

"దేశం మొత్తంమీద హిందూ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల సక్రమ నిర్వహణకు, వానిని పరిపాలించేలో వుండడానికి గాను అనుసరించ వలసిన తీసుకోవాలని, కేంద్రప్రభుత్వం చేయగలసే యోచనలు ప్రభుత్వానికి వున్నాయి. అయితే ఇందుకు సంబంధించిన అంశాలు కొన్నింటి విషయంగా జాగ్రత్తగా పరిశీలించవలసిన అవసరం ప్రభుత్వం భావించింది. అందుకు అనువుగా ఈ సంఘాన్ని నియమించింది. దీని పరిశీలనాంశాలు ఇవి:-

(1) హిందూ ధర్మాదాయ, దేవాదాయ సంస్థల వ్యవస్థను మూలంగా పరిశీలించి, వానిలో వేటిని ప్రజాసంబంధమైన మతసంస్థలుగా పరిగణించవచ్చునో సూచించడం.

(2) ఈ సంస్థలను ఎలా నిర్వహిస్తున్నదీ, వీని నిధులను ఎలా వినియోగిస్తున్నదీ పరిశీలించి, అలాంటి సంస్థల సక్రమ నిర్వహణకు, వానినిధుల వినియోగానికి తగినమార్పులు చేయడం.

(3) ఈ సంస్థల అధికారులను ఎలా అంటే వారసత్వం, నామినేషను లేదా నిర్దిష్ట పద్ధతులలో ఎన్నుకోవాలో దర్యాప్తుచేయడం.

(4) అర్హతలు ఎన్నికకు ఇప్పుడున్న పద్ధతులు సక్రమంగా వున్నదీ లేనిదీ పరిశీలించి, వానిని మెరుగుపరచదగిన సూచనలు చేయడం.

(5) వీనికి సంబంధించిన ఇతరత్రా వ్యవహారాలు వుంటే, వానిని దర్యాప్తు చేయడం అవసరమని ఈసంఘంభావిస్తే అవి పరిశీలించి, నివేదిక అందజేయడం.

## టిబెట్ భవితవ్యం

### దలైలామాకు అమెరికా హామీ

వాషింగ్టన్, ఫిబ్రవరి 29: "టిబెటన్ ప్రజలు తమ రాజకీయ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకోవాలని అమెరికా అభిప్రాయపడుతోంది. స్వయంనిర్ణయ సూత్రాన్ని అమెరికన్ ప్రజలు బలపరుస్తున్నారు" అని అమెరికా విదేశాంగ మంత్రి హెర్టర్ దలైలామాకు వ్రాసిన లేఖలో తెలిపారు.

పమితిలో టిబెట్ సమస్యవచ్చినప్పుడు అమెరికా మద్దతుకు కృతజ్ఞతి తెలుపుతూ దలైలామా జవహర్ లాల్ నెహ్రూకు వ్రాసిన లేఖకు, దానికి హెర్టర్ ఫిబ్రవరి 20-న ఇచ్చిన జవాబును విదేశాంగ శాఖ విడుదలచేసింది.

హెర్టర్ జవాబులో ఇలావున్నది: "చైనా సార్వభౌమాధికారానికిలోబడి టిబెట్ స్వపరిపాలనాధికారం కల రాజ్యమని అమెరికా చిరకాలంగా భావిస్తూవచ్చింది. సంప్రదాయసిద్ధంగా స్వయంనిర్ణయ సూత్రాన్ని అమెరికన్ ప్రజలు బలపరుస్తున్నారు. ఈ సూత్రం టిబెట్ ప్రజలకుకూడా వర్తించాలని తమ రాజకీయ భవితవ్యాన్ని తామే నిర్ణయించుకోవాలని అమెరికా ప్రభుత్వ అభిప్రాయం."

శ్రీ మహ్ఫీజ్ అలీఖాన్‌ను శిలువు అవంతరం కరీంనగర్ కలెక్టరు జిల్లా మాజిస్ట్రేటుగా శ్రీ అల్లాయార్ ఖాన్‌ను నియమించారు.

శ్రీ బి. హెచ్. నాగభూషణరావు శ్రీ పి. మల్లికార్జునరావుగారు తూర్పు గోదావరి జిల్లాలో మాజిస్ట్రేటుగా నియమించారు.

## భారత్‌లో అణు విద్యుత్ కేంద్రాలు

### రష్యా, అమెరికా శాస్త్రజ్ఞుల సలహాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: భారతలో అణుశక్తి విద్యుత్తోత్పాదక కేంద్రాలను నెలకొల్పడంగురించి, అణుశక్తిని శాంతి కార్యాలకు వినియోగించడం గురించి భారత ప్రభుత్వ ప్రతినిధులతో అమెరికన్, రష్యన్ ప్రతినిధివర్గాలు సమాలోచనలు జరుపుతున్నవి. ఈ ప్రముఖులు నిన్న నే ఢిల్లీ వచ్చారు.

జగత్ప్రసిద్ధి అణుశాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ ఎ. ఎస్. ఎమ్మెన్‌సోవ్ నాయకత్వంక్రింద సోవియట్ ప్రతినిధి వర్గం నేటి సాయంకాలం యిక్కడనుంచి బొంబాయికి బయలుదేరివెళ్ళింది. భారత అణుశక్తి సంఘం అధ్యక్షుడు డాక్టర్ హెచ్. జె. భాభా నాయకత్వాన భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గంతో వారు మంతనాలు జరుపుతారు.

అమెరికన్ అణుశక్తి సంఘం అంతర్జాతీయ వ్యవహారాలశాఖ డైరెక్టర్ శ్రీ మైరన్ బికారాల్డెర్ నాయకత్వాన కల అమెరికా ప్రతినిధివర్గం త్వరగా మన్నగల ప్రదేశాలను సందర్శిస్తున్నది. ఒకవారం పిమ్మట భారత ప్రతినిధి వర్గంతో సంభాషణలు జరుపుతుంది.

## తిరుపతి హిందీ ప్రేమీమండలి

తిరుపతి, ఫిబ్రవరి 22: శ్రీ త్యాగరాజస్వామిసభ ఆవరణలో శ్రీ పి. రాధాపతి అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో హిందీ ప్రేమీమండలిని పునరుద్ధరించాలని నిర్ణయించారు. కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు శ్రీ పి. అప్పారావు, ఉపాధ్యక్షులు శ్రీ పి. రాధాపతి, కార్యదర్శి శ్రీ యం. సంగమేశం, సంయుక్త కార్యదర్శి శ్రీ సి. ఆర్. వెంకటేశ్వరరావు.

## ముఖ్యమంత్రి సంపత్తిదానం

హైదరాబాదు, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య శ్రీ వినోబాజీ ప్రారంభించిన సంపద్దానపుద్యమం సందర్భంలో ప్రతినెలా పాతిక రూపాయిల సంపద్దాన పుద్యమము క్రింద ఇర్వుడానికి నిశ్చయించారు. ఈ సంగతిని వారు నిన్న వారిని కలుసుకున్న పరిశోధనా కార్యక్రమాలు శ్రీ ప్రభాకర్ జీ, సి. వి. చారికి తెలియజేశారు.


## ఉద్యోగులు

ఇంటర్ వ్యూకు పిల్చినవారు ఎప్పటికీ రావు. కొత్తవారు 70+40 పైకావాలి. ఖాళీలు 6. రూల్స్ కు 2 ఎం. ఓ. చిత్తరంజన్ ఎంటర్ ప్రైజెస్, హైదరాబాద్-1కి పంపాలి. ఇంటర్ వ్యూ చార్జీ లివ్వబడును.

## హోమోపతి నేర్చుకోండి

ఇంటిలో నేర్చుకొని డాక్టరవండి. కర్తింపబడిన మా సంస్థనుండి డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము Indian Institute of Homeopathy, (H-45) Goal Bagh, Amritsar.

ACOSTO

"అకాస్టో"

క్రమమైన ధ్వనుల నిచ్చేట్లు తయారైన అట్టు....

* బరువులేనిది-చదరపు అడుగు ½ పౌను బరువు మాత్రమే
* నిప్పు అంటుకోనిది-మద్రాసుఫైర్‌సర్వీసు డైరెక్టరు వారినుండి సర్టిఫికేటు పొందినది
* అనలు రంపరంగు అమర్చినదో పెల్లా ఆకర్షణీయంగా చేయునది
* ధ్వని సంబంధమైన గుణములు పోకుండా రంగులు వేయు వీలైనది

విశాలమైన గోడలకు తాపుటకు తగినదీ క్రమమైన ధ్వనుల నిచ్చేట్లు తయారై యీ అట్టులమిక్కిలి పేరుగాంచినవి. ఇండియాలో విశేషంగా గొప్ప థియేటర్లకు, హాల్సుకువాడుచున్నారు. పాఠశాలా దాన్లు, కొత్తి భాతాదాన్ల నుండి హెచ్చుగాఆర్డరుస్తున్నవిగాన, "అకాస్టో" అని విఖ్యాతి గాంచిన యీఅట్ట

....మరల వచ్చినది



సుందర్‌దాస్ ట్రేడింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ.

పురుషోత్తమ్ బిల్డింగ్స్, నెం. 193, మౌంట్ రోడ్, మద్రాసు-2.

ద్వితీయ దశ



అన్ని రాష్ట్రాలలో, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న కొన్ని ప్రత్యేక ప్రాంతాలలోను, రెగ్యులేటెడ్ మార్కెట్లలోను మెట్రిక్ తూకాలు 1958 అక్టోబరు 1వ తేదీ నుండి ప్రవేశపెట్టబడ్డాయి. పూర్తిగా అమలుపరచడానికిగాను అప్పట్లో రెండేళ్ల వ్యవధి నిర్ణయింపబడింది.

ఈ రెండేళ్ల వ్యవధి 1960 సెప్టెంబరు 30వ తేదీతో ముగుస్తుంది. ఆ తర్వాత పై చెప్పిన ప్రాంతాలలో మెట్రిక్ తూకాల వినియోగం నిర్బంధమవుతుంది.

ద్వితీయ దశ ప్రారంభించడానికి అప్పుడే ఏర్పాట్లు జరుగుతున్నాయి. దేశంలోని మిగతా ప్రాంతాలకు కూడా ఈ పద్ధతి విస్తరించబడుతుంది. కేరళ రాష్ట్రమంతటా మెట్రిక్ పద్ధతి తూకాలు ప్రవేశపెట్టబడ్డాయి. ఇతర రాష్ట్రాలుకూడా త్వరలోనే ఈ పద్ధతిని అవలంబిస్తాయి.

మార్పు మన మంచికే | మెట్రిక్ పద్ధతి

అంతటా ఒకేపద్ధతి-ఎంతో సులభమైనది

భారత ప్రభుత్వం వారిచే జారీ చేయబడినది

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగుతుందో తెలుసుకోవాలనిగాని, మీ వివాహ సంబంధాలనిగాని, మీ తెలివితేటలతో సంపాదించిన డబ్బు పోగొట్టుకోకుండా మీకు యిష్టమైన పూవు పంపగలరు. మీ అదృష్టం మీకు తెలియజేస్తాను. పూర్తి వివరములు మీ పరిస్థితి నిగూఢమైనదైనా సరే వ్రాయండి. జ్యోతిష శాస్త్రములోని సమస్త విషయములు మీకు తెలియజేస్తాను. మీరు కొన్నవారైనా లేదా లగ్నాలు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములో మీకు గల కలతలు, ఉద్యోగం విషయంలో సలహాలు, సూచనలు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, ఆకస్మాద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మీవారిగా వ్రాసితాను. 1-4-0 లకు మాత్రమే వి.పి.గా పంపగలను. (వి.పి.చార్జీలు ప్రత్యేకం) సంపూర్ణజాతకం లేదా జాతకంలేని పక్షాన శాంతిచేయు విధానంకూడా తెలుపగలను. వివరములు మీ ఫోటోతో పాటు పంపబడును. మీరు పంపిన ఫోటోలు మీకు తిప్పివేయబడును. ఒక్కసారి పరీక్షించండి. అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Rai Jyotishi (AP-3) Jullundur City.



రవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి

భాస్కరారిష్ట (నాకితినే దగ్గుమందు)

దగ్గు, జలుబు, నొప్పులు పడిశము (అనగా నన్నా, అధికోలంగా నన్నా) ఊపిరి తిత్తులలో రొంప, శీతజ్వరము, ఊపిరితిత్తుల వాపులను పోగొట్టి ఆరోగ్యమిచ్చును.

మీ వూరిలోని మా సాకినుల నడగండి.

తినడానికి భయమా?

హ్యాలెట్స్

మిక్శ్చర్

భోజనం తరువాత కల్గే కడుపు వాపుకి సుస్థిరముగా నివారణ కలుగును.

పి. జె. హ్యాలెట్ & సన్ (ఇండియా) ప్రైవేటు లిమిటెడ్

86/A వడుపేరి వాడుక్ స్ట్రీట్, మద్రాసు-3

CH.635



ప్రకటన

అడ్రసు మార్పు

1960 మార్చి 1వ తేదీనుండి మేము, నెం. 52, పీటర్స్‌రోడ్, రాయపేట, మద్రాసు-14 నందలి మా స్వంత భవనమునుండి పనిచేయుచున్నామని ప్రకటింప మిక్కిలి సంతసించుచున్నాము

పోస్టు బాక్సు నెంబరులోను, టెలిఫోన్ నెంబరులోను మార్పులేదు. అవి ఇదివరకు వలెనే క్రిందిప్రకారం వుండగలవు.

టెలిఫోన్ నెంబరు : 86551

పోస్టు బాక్సు నెంబరు : 2441, మద్రాసు-2.

TVS

మద్రాస్ మోటార్ & జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్

సుందరం ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

(టి. వి. యస్. వారి యూనిట్)



శ్రీ సారథి స్టూడియోస్

కులదైవం

రేపే విడుదల





Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd by S. Radha Krishna at the Andhra Patrika Press, 6 & 7 Thambuchetty Street., Madras-1. Editor: S Sambhu Prasad. Phone: Madras 2544 &21747., Hyderabad 5703.

# ఆంధ్రప్రదేశ్‌లో వంతెనల పథకాలు

## ప్రణాళికా సంఘ పరిశీలనలో జాప్యం: రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 29: ఆంధ్రప్రదేశ్‌లో వంతెనలకు సంబంధించిన పథకాలన్నింటినీ కేంద్ర ప్రభుత్వము ప్రణాళికా సంఘం వారికి పంపించారనీ, వారిదగ్గిరే వాటిని చూస్తి ఆలస్యము అవుతున్నదనీ కేంద్ర డిప్యూటీ ప్లానింగ్ మంత్రి శ్రీ ఎస్. యన్. మిశ్రా రాజ్యసభలో నేడు వెల్లడించారు.

శ్రీ నవాబ్ సింగ్ చౌహాన్ ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ మిశ్రా ఇలా చెప్పారు.

"ఆ పథకాలలో కొన్నిటికు వంతెనల సంబంధించి ప్రత్యేక కార్యక్రమాలతో ప్రణాళికా సంఘానికి సంబంధం లేదు. వాటికి సంబంధించిన విషయం లోనూ, ముందు కొనసాగించే విషయంలోనూ, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటాయి. ఈ పథకాలకు కొంతమేరకు మంజూరు చేసుకుంటాయి. ఆ తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు చేతుల్లోనున్న సమయ, జాతీయ ప్రాధాన్యతలలో ఇవి ఏ స్థానాలు గానూ వుంటే కేంద్ర రోడ్డు రవాణా శాఖవారే చూచుకుంటారు.

కృష్ణమీద వంతెనకు సంబంధించి పెండింగ్లో వుంచబడినట్లు చేయటంలో కేంద్రంవారి ఆలస్యము జరిగిందన్నమాట నిజం కాదు. అసలు మొదటి పెండింగు ఎదీ కేంద్రానికి అందలేదు. కాని ఈ విషయానికి గోదావరిమీద వంతెనకు సంబంధించిన పథకము ఒకటి కేంద్రానికి అందింది."

## శాసనసభలో చమత్కారాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 29: — ఆచార్య వినోబా భావే భూదాన, గ్రామదాన సిద్ధాంతాలతో బాటు సర్వోదయము-సమయదానము-అనుల్లోకి తెచ్చిన గౌరవము కాంగ్రెసు శాసన సభ్యుడు శ్రీ వంబూరి శ్రీనివాసరావుకు దక్కింది.

బడ్జెటుపై జరిగిన సాధారణ చర్చలో పాల్గొన్న శ్రీ వంబూరి తనకు ఇచ్చిన సమయంలో దాదాపు అంతా కమ్యూనిస్టు వాదులను ఖండించడానికి వినియోగించి, 'ఉపసంహారము' ప్రారంభించారు. సమయం అయిపోయిందని ధ్యక్షులు గంట మ్రోగించగానే శ్రీ వంబూరి భూదాన్, గ్రామదాన్ లాగే సర్వోదయ శాసనసభ్యులకు 'సమయదానము' ఇమ్మని సూచించారని మనవి చేసుకున్నారు.

* * *

ఒక కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ ఉప్పల మల్లయ్య హరిజనోద్ధరణకు కటాయించిన మిత్తాలను చూస్తే గుడ్డివాడు, కుంటివాడు ఇద్దరు బిచ్చానికి వస్తే గుడ్డివాడి కర్ర తీసుకొని కుంటివాడికి వేసినట్లు వున్నదన్నారు.

* * *

స్వతంత్ర సభ్యుడు శ్రీ యస్. రాములు శ్రీకాకుళములో జరుగుతున్న ఆందోళనలు ప్రస్తావిస్తూ "మేము స్వతంత్రులము, ఎవరివద్దనూ కాపడలేదు. అందువలన మా జిల్లా వెనుకబడిన జిల్లా అయింది.

### శ్రీకాకుళం జిల్లా స్వతంత్ర పార్టీ

శ్రీకాకుళం, ఫిబ్రవరి 10: శ్రీకాకుళంజిల్లా స్వతంత్రపార్టీ ఈ కింది కార్యవర్గాన్ని అధ్యక్షులు శ్రీ గౌతు లచన్న ఏర్పాటు చేశారు.

ఉపాధ్యక్షులు— శ్రీయుతులు ఎ. మోహనరావు, ఎస్. జగన్నాథం గారలు. ప్రధాన కార్యదర్శులు— శ్రీయుతులు పి. పుండరీకాక్షుడు గారి, కె. హరిశ్చన్ద్ర చౌదరిగారలు. సహాయ కార్యదర్శులు శ్రీయుతులు కె. సత్యశిగారావు, గంగ వాయకులు, పి బలరామనాయుడు గారలు.

జిల్లాలోని స్వతంత్ర పార్టీ శాసన సభ్యులందరిని ప్రత్యేక కార్యనిర్వాహకులుగా కార్యవర్గం సమయానికి అహ్వానిస్తారు.

### అర్బన్ కో ఆపరేటివు బ్యాంకు అధ్యక్షుని ఎన్నిక

నెల్లూరు, మార్చి 1: శ్రీ వి. అనంతరామయ్య ఇవాళ నెల్లూరు కోఆపరేటివు బ్యాంకు అధ్యక్షులుగా ఎన్నికైనారు. ఈ పదవికి శ్రీ ఆర్. యల్. రెడ్డి అన్నగారు పోటీచేశారు.

శ్రీ వి. సుబ్బప్పయ్య, శ్రీ కొట్రా ఆదిశేషయ్య 20 సంవత్సరములుగా బ్యాంకుకు చేసిన అఖండ సేవను ఎత్తిచూపుతూ ప్రస్తుతించి వారాభియులకు పదవి వేశారు. (స్వ వి)

### రాజభవనం వార్తలు

హైదరాబాద్, మార్చి 1: మర్నాడు శ్రీ ఫిరోజ్ గాంధీ వారాసి నిన్న సమాబూజీ నగర్ జిల్లా కర్యలవ సుగింపుకొని రాజధానికి తిరిగివచ్చారు.

# కొల్లేరు సర్వే

## ఉపముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 1: కొల్లేరు పరిసర్వే పర్యాటక పథకమువుంటే దానిని ప్రభుత్వం తప్పకుండా శీఘ్రంగా అమలు జరుగుటలనని ఉపముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఇవాళ శాసనసభలో చెప్పారు.

శ్రీ కలంకి విశ్వేశ్వరరావు అసలు ప్రశ్నకు సమాధానముగా పశ్చిమగోదావరి కృష్ణాజిల్లాలలోని కొల్లేరు సర్వే ప్రతిపాదనలు ప్రభుత్వం ముందు లేవని చెప్పారు.

శ్రీ వావిలాల: మొత్తం భూమి సర్వే చెస్తారా?

ఉపముఖ్యమంత్రి: అందుకోసము ప్రతిపాదనలు వుంటే అందుకు ప్రభుత్వం అవసరమైన చేయిస్తాము.

శ్రీ కృష్ణానాథరావు: ఎందుకు ప్రభుత్వము సర్వే చేయించ పూనుకోగా? సహకారపద్ధతి సాగుచేసే కారణము మనిషికి రెండు యకరాలు కండాలని ఎవరు వుందిని భూమి నుంచి అక్కడ తొలగించారు. వారికి ప్రత్యామ్నాయముగా భూమి ఇవ్వమని కోరుతున్నాము, వారికి భూమి ఇవ్వడానికి సర్వే చేయించడం అవసరమేగదా?

ఉపముఖ్యమంత్రి: ఇదివరకు అక్కడ రెండు సహకార సంఘాలు పేద్యానికి ఏర్పాటు చేయబడినవి. ఒక్కొక్కదాంట్లో 11 వందల మంది సభ్యులు వున్నారు. అవకాశము వుంటే వారికి భూమి ఇవ్వడానికి అభ్యంతరం లేదు.

శ్రీ వంబూరి శ్రీనివాసరావు: నా నియోజకవర్గములో నాలుగు వందల మందికి భూమిపోయి జీవనోపాధి పోయింది. క్రింది ఉద్యోగులు ఈ సందర్భములో ప్రతిపాదనలు పంపించారు. ప్రభుత్వం త్వరలో పుత్తిగ్వులు మంజూరు చేయిస్తారా?

ఉపముఖ్యమంత్రి: మూడ్గర్ ఇంతకు మించి సమాచారము లేదు.

## ఇండో సిలన్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం

### స్టేషన్ మాస్టర్ అరెస్టు

కడలూరు, మార్చి 1: క్రితంరోజు వారంవాడు పన్రుటి స్టేషనులో ఇండో-సిలోన్ ఎక్స్‌ప్రెస్ గుడ్సుబండితో ఢీకొన్న సందర్భంలో, ఎర్రూట స్టేషనుమాస్టర్‌ను, పాయింట్స్ మన్‌ను పోలీసులు అరెస్టుచేసి సబ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. సబ్ మేజిస్ట్రేట్ వారిని రిమాండు వారిని విడిచి పెట్టారు.

# ఒంగోలు నీటి ఎద్దడి

## సైనిక సహాయానికి పురపాలకుల అభ్యర్థన

ఒంగోలు, ఫిబ్రవరి 28: నీటి పరిపరా పథకం అమలు జరిగే పరికి చాలా కొలం పట్టగలదు. ఈలోగా వేసవి సమీపిస్తున్నది. తాత్కాలికంగా గుండ్లకమ్మ నుంచి గొట్టాల ద్వారా పంపిణీ చేయుటకు పూనుకొని ప్రజలు ఊరు నిడిచి వెళ్లాల్సొస్తుంది అంగుకని రక్షణశాఖ సహాయాన్ని పురపాలకులు అర్థించారు.

రక్షణశాఖ సమాధానం పంపిస్తూ నెల్లూరులోని ప్రాంతీయ సైనిక కార్యస్థానంతో సంప్రతించవలసిందిగా కోరింది. పార్లమెంటు సభ్యుడు శ్రీ కొండా వెంకటప్పరెడ్డి రక్షణశాఖతో మాట్లాడి త్వరలో సహాయం అందేటట్లు చూస్తే బాగుగా ఉండేటట్లు వుంటుంది. స్వ. వి.

## పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు

### అనుబంధకళాశాలల్లో ఇప్పటికి అసాధ్యం

విజయవాడ, మార్చి 1: అనుబంధ కళాశాలలలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు ప్రవేశపెట్టడం ఇప్పటికి అసాధ్యమని విద్యామంత్రి శ్రీ ఎన్. బి. పి. పట్టాభిరామారావు గతరాత్రి కాకినాడనుంచి హైదరాబాదుకు తిరిగి వెడుతూ "ఆంధ్రపత్రిక" ప్రతినిధికి తెల్పారు.

"పోస్టుగ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించడానికి విశ్వవిద్యాలయాన్ని, విశ్వవిద్యాలయాల సహకార సంఘాన్ని ఒప్పించాలి. విశ్వవిద్యాలయ కళాశాలలలో సైతం ఇప్పుడు సమర్థులైన అధ్యాపకులకు కొరతగా ఉన్నది. అంచేత విశ్వవిద్యాలయానికి ప్రస్తుతం ఉన్న ప్రతిష్ఠ, విద్యాప్రమాణం సమకూరటానికి ఎంతో కాలం పట్టేటట్టుంది. అనుబంధ కళాశాలలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు ఏర్పాటు చేసినట్లయితే డిగ్రీలు చౌకగా అవుతాయి. కళాశాలలలో ఈ కోర్సులు పెట్టాలనే భావానికి నేను సుముఖుణ్ణే అయినా, సమర్థులైన అధ్యాపకులు లేనిదే ఆపని చేయటం వివేకం కాదు. విద్యాప్రమాణాలను తగ్గించడానికి నేను అంగీకరించను" అని మంత్రి అన్నారు.

రాజమండ్రి కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు పెట్టడానికి సంబంధించిన వివరాలను అందజేయవలసిందిగా, విద్యాశాఖ డైరెక్టరు ఆ కళాశాల ప్రధానాధ్యాపకుని అడిగిన విషయం మంత్రిదృష్టికి తేగా, ఆయన ఇలా అన్నారు." ఈ కోర్సులను ప్రారంభించడానికి విశ్వవిద్యాలయం అనుమతి పొందనిదే, వివరాలు పంపవలసిందని కోరటం పరిణామ పనికాదు. భవనాలధనతి ఉన్నంమాత్రంచేతి ఈ కోర్సులు పెట్టే వీలులేదు. భవనాల పరిశోధనాగారాలు ముఖ్యం కాదు. సమర్థులైన అధ్యాపకులు అవసరం."

# అరబ్ లీగ్ రాజ్యాలలో అభిప్రాయ భేదాలు

## పాలస్తీనారాజ్యం ఏర్పాటుకు జోర్డాన్ ప్రతినిధివర్గం ప్రతిఘటన

కైరో, ఫిబ్రవరి 29: అరబ్ సమస్యల పరిష్కారానికి మూడు వారాలు గడవకముందే ఇరాక్ లో దళాలు జరుపుతున్నప్పటికి అరబ్ లీగ్ సభ్యత్వ రాజ్యాలు తమలో తాము కీచులాడుకొంటుండంగల్ల, ఇచ్చిన ఇంగా ఏమీ సేలలేదు.

పాలస్తీనా సైన్యాన్ని పునరుద్ధరించడం; అరబ్ కొందిశీకులకు పాలస్తీనా రాజ్యాన్ని ఏర్పాటు చేయడం- ఈ రెండు ప్రధాన సమస్యల పైనా అరబ్ లీగ్ సమావేశంలో జరిపింది. అభిప్రాయ భేదాలవల్ల ఈ సమస్యలను తెమ్మరుకుండా విచ్చే సమావేశానికి వాయిదా వేసింది. ఈ సమావేశం సెప్టెంబరులో జరుగుతుంది. ఈ అభిప్రాయ భేదాలు లంగ నేషనల్, ట్యునీషియాలు లీగ్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనకుండా గా వెళ్లాయి.

పాలస్తీనా సైన్యాన్ని గాని, అరబ్ కొందిశీకులకు పాలస్తీనా రాజ్యాన్ని గాని పునరుద్ధరించడానికి జోర్డాన్ ప్రతినిధి వర్గం సమిమా ఒప్పుకోలేదని అభిజ్ఞులు చెబుతున్నారు. తమదేశ జనాభాలో 2/3 వంతులమంది పాలస్తీనావారేనని ప్రత్యేక పాలస్తీనా రాజ్యాన్ని గాని సైన్యాన్ని గాని ఏర్పాటు చేస్తే తమ ఉనికికి దెబ్బతగులుతుందని జోర్డాన్ అభిప్రాయపడుతోంది.

### అరబ్ రాజ్యాలకు హెచ్చరిక

మూడువారాలుగా కొనసాగిన అరబ్ లీగ్ కౌన్సిల్ సమావేశాలు సమాప్తమైన తరువాతి అధికార పత్రికలు వెలువడింది. ఇజ్రాయేల్ నుండి గాని యూనుతత్వాన్ని బలపరిచే రాజ్యాలనుండి గాని దురాక్రమణ జరిగితే ఎదుర్కొడానికి అరబ్ రాజ్యాలు హెచ్చరించడమైనది.

1948లో ఇజ్రాయేల్‌ను ఎదుర్కొన్నట్లే దురాక్రమణ ఏదైనా సంభవిస్తే ఉమ్మడిగా ఎదుర్కొడానికి అరబ్ రాజ్యాలు ఇదివరకే కట్టుబడిఉన్నాయి. ఇప్పుడు మళ్ళీ అరబ్ రాజ్యాలు కలసికట్టుగా ఎదుర్కొవాలని లీగ్ తీర్మానం చేయడంలో కొత్త ఏమీ లేదనీ, అభిప్రాయ భేదాల వల్ల అనేక అరబ్ రాజ్యాలు తమ కర్తవ్యాన్ని పాలించకపోవడం బట్టి ఈ తీర్మానం చేయవలసిందని అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

పశ్చిమ సిరియా వ్యవహారాలలో విదేశీయోకం ఆ ప్రాంతం భద్రతకు, ప్రపంచ శాంతికి హానికరమని ఏమితి ప్రణాళికకు విరుద్ధంగా పాలస్తీనా సమస్య విషయంలో ఎగిరైనా జోక్యం కల్పించుకుంటే పశ్చిమాసియా ప్రమాదం హెచ్చి చిక్కులు మరింత పెరిగిపోతాయని లీగ్ కౌన్సిల్ తమ తీర్మానంలో హెచ్చరించింది.

జోర్డాన్ వారిని మళ్ళించి వేయడానికి ఇజ్రాయేల్ చేసే ప్రయత్నం దురాక్రమణ వ్యూహమని, దీన్ని ప్రతిఘటించడానికి అరబ్ రాజ్యాలు పూర్తి సంసిద్ధంగా వుండాలని తీర్మానించింది.

అరబ్ రాజ్యాల సమస్యలు అవసరాన్ని గురించి, ఆయా రాజ్యాలవారి కొంతమంత్రులతో ఏప్రిల్ 80వ అసాధారణ సమావేశం జరపాలని మొరాక్కో చేసిన సూచనను లీగ్ కౌన్సిల్ ఆమోదించింది. అరబ్ రాజ్యాల సమస్యలతోపాటు ఇరాక్, ట్యునీషియాలు నితిగా, సభ్యరాజ్యాలవారి అభిప్రాయ భేదాలు పరిష్కారం చేయడానికి ఈ సమావేశంలో ప్రయత్నం జరగవచ్చని తెలుస్తోంది.


50 వ రోజు

అన్ని పత్రికలూ ఏకగ్రీవంగా అభినందించిన మహోన్నత మనోరంజక చిత్రము

మేరువు

గౌతమి

బాలమిత్ర

సారంగి

సినీతార

ఆనందవాణి

ఆంధ్రపత్రిక

భాగధ్వని

కృష్ణాపత్రిక

ప్రజామత

సినిమారంగం

చుక్కాని

ఆంధ్రప్రభ

సినీరమ

సినిమా

నవజీవన

నిరాశలేంద్ర

కినిమా

ఆంధ్రప్రభ సచిత్రవారపత్రిక

వాహిని

మధురవాణి

రూపవాణి

ఆంధ్రసచిత్ర వారపత్రిక

చిత్ర

శ్రీ ప్రొడక్షన్స్ వారి

శాంతి నివాసం

సిరిసంపదలకన్న, కుటుంబక్షేమమునకు శాంతియే పెన్నిధియనీ, పరస్పర అనురాగవాత్సల్యములే, నిధానమనీ నిమ్మలుపప్రేమతో, నిరంతరసేవానిరతితో, పతిప్రేమనుబడసి, తనకుటుంబమును శాంతినిలయము చేసిన సౌజన్యవతి జీవితగాథ

అన్నికేంద్రములలోను విజయవంతముగ ప్రదర్శింపబడుచున్నది!

రాజశ్రీ విడుదల

BAKTHA